తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
07 ఏప్రిల్ 2026
సంపుటి 03
సంచిక 179
పేజీలు 9
వెల రూ. 5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com



ప్రజా ఉద్యమం

## 'జలధార'

- ప్రతి ఎకరాకు నీరు - ప్రతి రైతుకు భరోసా
- ముఖ్యమంత్రి చంద్రబాబు 'జలధార' ప్రారంభం!
- తాడిపత్రి నుంచి రాష్ట్రవ్యాప్త నీటి భద్రత 100 రోజుల యాక్షన్ ప్లాన్ శ్రీకారం
- భూగర్భ జలాల పెంపుదల, చెరువుల పూడికతీత లక్ష్యంగా ప్రజా ఉద్యమం
- అనంతపురం జిల్లా స్ఫూర్తితో సాగునీటి సంఘాల సారథ్యంలో ముందడుగు

మిగతా 2వ పేజిలో..

# విద్యా వ్యవస్థలో నాణ్యత పెరుగుతుందా?



- కొత్త విధానాలు వేగం పెంచుతున్నాయా?
- అమలు లోపాలు విద్యపై ప్రభావం చూపుతున్నాయా?
- నైపుణ్యాలు, నాణ్యత మధ్య అంతరం ఇంకా కొనసాగుతోందా?

డెస్క్, ఏప్రిల్ 6(తరంగాలు ప్రతినిధి): దేశ విద్యా రంగంలో ప్రస్తుతం వేగంగా మార్పులు జరుగుతున్నాయి. జాతీయ విద్యా విధానం అమలు దిశగా కేంద్రం, రాష్ట్రాలు చర్యలు వేగవంతం చేస్తున్నాయి. నైపుణ్యాధారిత బోధన, డిజిటల్ లెర్నింగ్, మల్టీడిసిప్లినరీ కోర్సులు వంటి మార్పులు విద్యను ఆధునికీకరించేందుకు కీలకంగా మారాయి. 2026 నాటికి పాఠశాల స్థాయి నుంచే నైపుణ్యాలపై దృష్టి పెంచడం, భాషా వైవిధ్యాన్ని ప్రోత్సహించడం వంటి చర్యలు అమల్లోకి వస్తున్నాయి. ఇటీవల పాఠశాలల్లో మూడు భాషల విధానం తప్పనిసరి చేయడం, ఆరో తరగతి నుంచే కొత్త భాషా పద్ధతులు ప్రవేశపెట్టడం వంటి నిర్ణయాలు విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచే ప్రయత్నంగా భావిస్తున్నారు. అలాగే, నైపుణ్యాధారిత బోధనను మధ్య తరగతుల నుంచే ప్రవేశపెట్టడం ద్వారా విద్యను ఉద్యోగావకాశాలతో అనుసంధానం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఈ మార్పుల అమలులో సమస్యలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. విశ్వవిద్యాలయాల్లో కొత్త కోర్సు నిర్మాణం అమలు సమయంలో అయోమయం, పరీక్షల ఆలస్యం, మూల్యాంకన విధానంలో స్పష్టత లేకపోవడం వంటి సమస్యలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కొత్త విధానాలు ప్రకటించినప్పటికీ, వాటి అమలు స్థాయిలో సమన్వయం లోపం, మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల లోటు వంటి సమస్యలు ఇంకా కొనసాగుతున్నాయి. అదనంగా, గ్రామీణ ప్రాంతాల్లో

మిగతా 2వ పేజిలో..



తెలంగాణ ఇంటర్ బోర్డు

## వద్ద ఉద్రిక్తత

- పీడీఎస్‌యూ ముట్టడి యత్నం!
- నిబంధనలకు విరుద్ధంగా క్లాసులు నిర్వహిస్తున్న కాలేజీలపై చర్యలకు డిమాండ్
- ప్రభుత్వ జీవోను ప్రైవేట్ యాజమాన్యాలు బేఖాతరు చేస్తున్నాయని ఆగ్రహం
- విద్యార్థి సంఘం నేతలను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించిన పోలీసులు

హైదరాబాద్, ఏప్రిల్ 06(తరంగాలు ప్రతినిధి): తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి (ఇంటర్ బోర్డు) కార్యాలయం వద్ద సోమవారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వేసవి సెలవుల్లో నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం నేతలు బోర్డు ముట్టడికి యత్నించారు. ముందస్తు అనుమతి లేకుండా కార్యాలయంలోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన విద్యార్థి నేతలను పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. దీంతో నాంపల్లిలోని ఇంటర్ బోర్డు పరిసర ప్రాంతాల్లో

మిగతా 2వ పేజిలో..



## బాసర క్షేత్రానికి మహర్దశ

- రూ. 225 కోట్లతో జ్ఞాన సరస్వతీ ఆలయ పునర్నిర్మాణానికి రేవంత్ రెడ్డి శంకుస్థాపన!
- అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేలా బృహత్ ప్రణాళిక
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులతో కలిసి భూమి పూజ చేసిన ముఖ్యమంత్రి
- భక్తుల సౌకర్యార్థం అధునాతన వసతులు, ఆలయ పునరుద్ధరణ పనులకు శ్రీకారం

2

## రాజకీయాలు పక్కన పెట్టండి

- రైతుల కోసం పని చేయండి
- కోహెడ ఫ్రూట్ మార్కెట్‌పై హరీష్ రావు విమర్శలు
- రైతుల కోసం పోరాటం చేస్తాం
- మార్కెట్ స్థలాన్ని సందర్శించిన బీఆర్ఎస్ నేతలు
- రైతుల ప్రయోజనాలే ప్రధానమని స్పష్టం
- ప్రభుత్వంపై భూముల అమ్మకానికి ఆరోపణలు



కోహెడ, ఏప్రిల్06(తరంగాలు ప్రతినిధి): కోహెడ పండ్ల మార్కెట్ ప్రాంతాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి హరీష్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ స్థలాన్ని పరిశీలించి రైతుల సమస్యలపై నాయకులతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బండారు లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. మార్కెట్ అభివృద్ధి, రైతుల

మిగతా 2వ పేజిలో..



2

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

- ఆదిలాబాద్‌ను దేశంలో అగ్రస్థానానికి తీసుకెళ్తాం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ప్రతి నియోజకవర్గానికి సమాన ప్రాధాన్యం -- వివక్షకు తావు లేదన్న సీఎం
- పారిశ్రామిక, విద్యా, పర్యాటక కేంద్రంగా ఆదిలాబాద్ రూపాంతరం లక్ష్యం

- ప్రాణహిత--చేవెళ్లతో సాగునీటి విప్లవం, యువతకు ఉపాధి హామీ

## 45 రోజుల కాల్పుల విరమణకు రంగం సిద్ధం?

- పశ్చిమాసియా ఉద్రిక్తతల తగ్గింపునకు ఈజిప్ట్, పాకిస్థాన్, టర్కీల భారీ స్కెచ్
- హోర్ముజ్ జలసంధి పునరుద్ధరణే లక్ష్యంగా రెండు దశల ఒప్పందం
- అమెరికా ఉపాధ్యక్షుడితో పాక్ ఆర్మీ చీఫ్ కీలక చర్చలు



కైరో, ఏప్రిల్ 06 (తరంగాలు ప్రతినిధి): పశ్చిమాసియాలో ముదురు తున్న ఇరాన్ సంక్షోభానికి తెరదించేందుకు అంతర్జాతీయ స్థాయిలో దౌత్య ప్రయత్నాలు

మిగతా 2వ పేజిలో..

## అమెరికా పౌరసత్వంపై ట్రంప్ సర్కార్ సంచలన వాదన

- పుట్టుకతోనే పౌరసత్వం ఇక కుదరదు!
- 'బర్త్ రైట్ సిటిజన్‌షిప్' రద్దును సుప్రీంకోర్టులో సమర్థించుకున్న ఫెడరల్ ప్రభుత్వం
- శిశువు పౌరసత్వ హోదా నిర్ధారణపై న్యాయమూర్తుల ప్రశ్నల వర్షం
- హెచ్1-బీ వీసాదారులైన లక్షలాది భారతీయుల్లో మొదలైన ఆందోళన



వాషింగ్టన్, ఏప్రిల్ 06 (తరంగాలు ప్రతినిధి): అమెరికా గడ్డపై జన్మించిన ప్రతి బిడ్డకు సహజంగా లభించే పౌరసత్వ

మిగతా 2వ పేజిలో..

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
మంగళవారం, 07 ఏప్రిల్, 2026


## విద్యా వ్యవస్థలో నాణ్యత పెరుగుతుందా?

➢ మొదటి పేజీ తరువాయి

ఇంకా విద్యా నాణ్యత పెరగడంలో పెద్ద సవాళ్లు ఉన్నాయి. డిజిటల్ డివైడ్, వనరుల కొరత, సామాజిక అసమానతలు విద్యను అందరికీ సమానంగా అందించడంలో అడ్డంకిగా మారుతున్నాయి. విధానాలు ఎంత బలంగా ఉన్నా, అమలు బలహీనంగా ఉంటే ఫలితాలు కనిపించవు. విద్యలో ప్రాక్టికల్ జ్ఞానం, పరిశోధన, పరిశ్రమ అవసరాలకు అనుసంధానం ఇంకా పూర్తిగా సాధ్యం కాలేదు. మొత్తానికి, విద్యా వ్యవస్థలో మార్పులు వేగంగా జరుగుతున్నప్పటికీ, నాణ్యత పెరుగుదల పూర్తిగా సాధ్యమవ్వాలంటే సమగ్ర అమలు అవసరం. మౌలిక వసతులు, ఉపాధ్యాయుల శిక్షణ, సాంకేతిక వినియోగం, సమాన అవకాశాలు కలిసివస్తేనే ఈ మార్పులు నిజమైన ఫలితాలను ఇస్తాయి. లేకపోతే, విద్యా సంస్కరణలు కేవలం విధానాలకే పరిమితమై, నాణ్యత పెరుగుదల ప్రశ్నగానే మిగిలే ప్రమాదం ఉంది.

## బాసర క్షేత్రానికి మహర్దశ



నిర్మల్, ఏప్రిల్ 06  తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, నిర్మల్ జిల్లాలోని బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం ఘనంగా శంకుస్థాపన చేశారు. దక్షిణ భారతదేశంలోనే ఏకైక జ్ఞాన సరస్వతీ క్షేత్రంగా విరాజిల్లుతున్న బాసరను సమగ్రంగా పునరుద్ధరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా రూ. 225 కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న పునర్నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి భూమి పూజ నిర్వహించారు. ఈ చారిత్రాత్మక ఘట్టంతో బాసర క్షేత్రం ఇకపై అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకోనుంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రాంగణాన్ని విస్తరించడంతో పాటు, ప్రాచీన సంస్కృతి ఉట్టిపడేలా నిర్మాణాలు చేపట్టనున్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందించారు. అమ్మవారి కృపతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, విద్యార్థులకు జ్ఞాన సముపార్జనలో ఎటువంటి ఆటంకాలు కలగకూడదని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రార్థించారు. ఆలయ అభివృద్ధి పనుల నమూనాను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. బాసర ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా భక్తులకు కల్పించాల్సిన కనీస సౌకర్యాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. క్యూ లైన్ల క్రమబద్ధీకరణ, విశ్రాంతి గదుల నిర్మాణం, అన్నదాన సత్రాల విస్తరణ మరియు స్నాన ఘట్టాల ఆధునీకరణ వంటి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయనున్నారు. ముఖ్యంగా అక్షరాభ్యాసం కోసం వచ్చే వేలాది మంది చిన్నారులు మరియు వారి తల్లిదండ్రులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధునాతన వసతులను ఏర్పాటు చేయబోతున్నారు. గోదావరి నది తీరాన ఉన్న ఈ క్షేత్రాన్ని పర్యాటక పరంగా కూడా అభివృద్ధి చేసేందుకు దేవాదాయ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది.

ఈ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, ఎంపీలు జి. నగేష్, వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు బి. మహేష్ కుమార్ గౌడ్, దండే విఠల్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యేలు ఎ. మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, వెడ్మ బొజ్జు మరియు ఇతర ప్రజాప్రతినిధులు కూడా ఈ వేడుకలో భాగస్వామ్యమయ్యారు. ఆలయ పునర్నిర్మాణం కేవలం భౌతిక మార్పు మాత్రమే కాదని, ఇది తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే ప్రయత్నమని నేతలు అభిప్రాయపడ్డారు. నిధుల కొరత లేకుండా పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పనుల పర్యవేక్షణ బాధ్యతలను స్వీకరించారు. నిర్ణీత కాలవ్యవధిలోపు పునర్నిర్మాణ పనులను పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కృష్ణశిలలతో ఆలయ గర్భాలయాన్ని మరియు ఇతర మండపాలను నిర్మించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు. ఆధ్యాత్మిక శోభతో పాటు ప్రకృతి సౌందర్యం ఉట్టిపడేలా బాసర తీరాన్ని తీర్చిదిద్దనున్నారు. ఈ పనుల వల్ల స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, బాసర ఒక ప్రముఖ విద్యా మరియు ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత గుర్తింపు పొందుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బాసర క్షేత్రాన్ని నిర్లక్ష్యం చేసిన గత పాలకుల తీరును విమర్శించారు. తమ ప్రభుత్వం ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, యాదాద్రి తరహాలోనే బాసరను కూడా అద్భుతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. రూ. 225 కోట్లు ప్రాథమికంగా కేటాయించామని, అవసరమైతే మరిన్ని నిధులు ఇచ్చేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. ప్రతి ఏటా జరిగే వసంత పంచమి మరియు శరన్నవరాత్రి ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంతో బాసర వాసుల్లో మరియు భక్తుల్లో కొత్త ఆశలు చిగురించాయి.

## రాజకీయాలు పక్కన పెట్టండి

➢ మొదటి పేజీ తరువాయి

సమస్యలపై వారు అభిప్రాయాలు వెల్లడించారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ తాను రాజకీయాల కోసం కాకుండా రైతుల సమస్యల కోసం ఇక్కడికి వచ్చానని తెలిపారు. ఈ సమస్య ఏ పార్టీకి సంబంధించినది కాదని, రైతుల సమస్య అని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతుల కోసం పనిచేయాలని, దళారుల కోసం కాదు అని స్పష్టం చేశారు.గడ్డిఅన్నారం ఫ్రూట్ మార్కెట్ ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకుని 200 ఎకరాల్లో కోహెడలో ఈ మార్కెట్ నిర్మించాలని గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. రూ.350 కోట్ల నిధులు కేటాయించి, రూ.1000 కోట్లతో ప్రణాళికలు రూపొందించామని వెల్లడించారు. ప్రస్తుతం ప్రభుత్వం ఈ భూములను విక్రయించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఈ భూమి విలువ దాదాపు రూ.3000 కోట్ల వరకు ఉందని పేర్కొన్నారు. రైతులకు ఉపయోగపడే మార్కెట్ నిర్మాణం ఆపడం అన్యాయమని విమర్శించారు.రైతుల ప్రయోజనాలను కాపాడటానికి బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని హరీష్ రావు స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి మార్కెట్ నిర్మాణం పూర్తయ్యే వరకు ఉద్యమం కొనసాగిస్తామని తెలిపారు. రైతుల భూములను నిషేధిత జాబితాలో చేర్చి ఇబ్బందులకు గురి చేయవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రజా ఉద్యమం 'జలధార'

తాడిపత్రి, ఏప్రిల్ 06 (తరంగాలు ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా నీటి భద్రతను పటిష్టం చేసేందుకు ఉద్దేశించిన 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక 'జలధార'ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం నుంచి ఘనంగా ప్రారంభించారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడంతో పాటు, భూగర్భ జల మట్టాలను పెంచడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. నీటి సంరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ఇది ఒక ప్రజా ఉద్యమంలా సాగాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. సాగునీటి సంఘాల సభ్యుల భాగస్వామ్యంతో చెరువుల పూడికతీత, కాల్వల మరమ్మతులు వంటి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని ఆయన ప్రకటించారు. రాష్ట్రంలోని 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యుల సారథ్యంలో ఈ జలధార కార్యక్రమం క్షేత్రస్థాయిలో అమలు కానుంది. నీరు ఉంటేనే అభివృద్ధి, పరిశ్రమలు మరియు సంక్షేమం సాధ్యమవుతాయని, అందుకే జల వనరుల సంరక్షణకు తమ ప్రభుత్వం అగ్రతాంబూలం ఇస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. గతంలో ఎడారిగా మారుతుందని అందరూ భయపడిన ఉమ్మడి అనంతపురం జిల్లా, నేడు శాస్త్రీయ నీటి నిర్వహణ మరియు సంరక్షణ చర్యల వల్ల ఉద్యానవన రంగంలో అగ్రగామిగా నిలిచిందని ఆయన గుర్తు చేశారు. ఈ 100 రోజుల ప్రణాళిక ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి వ్యవస్థలను ప్రక్షాళన చేసి రైతులకు భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు.

అనంతపురం జిల్లాలో సాధించిన ఫలితాలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గణాంకాలతో వివరించారు. 2024లో జిల్లాలో సగటున 13.36 మీటర్ల లోతులో ఉన్న భూగర్భ జలాలు, సమర్థవంతమైన నీటి నిర్వహణ మరియు ఇంకుడు గుంతల వంటి చర్యల వల్ల 2.11 మీటర్ల మేర పెరిగి ప్రస్తుతం 11.25 మీటర్లకు చేరుకున్నాయని ఆయన వెల్లడించారు. ఈ విజయం రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. భూగర్భ జలాలను పెంచడం ద్వారా భవిష్యత్తులో కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని, ఇందుకోసం ప్రజలు మరియు ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నీరు ఉంటేనే సంపద సృష్టించబడుతుందని, రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రతి చుక్క నీటిని ఒడిసిపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చెరువులు నింపడం, చెక్ డ్యామ్‌ల పునరుద్ధరణ వంటి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో భూగర్భ జలాల పెంపులో ఆంధ్రప్రదేశ్ సరికొత్త రికార్డులు సృష్టించాలని, ప్రతి పౌరుడు ఈ నీటి సంరక్షణ యజ్ఞంలో భాగస్వామి కావాలని కోరారు. ఉమ్మడి అనంతపురం జిల్లా సాధించిన ఫలితాలను రాష్ట్రవ్యాప్తంగా పునరావృతం చేయడమే ఈ జలధార లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

ముగింపు ప్రసంగంలో ముఖ్యమంత్రి సాగునీటి సంఘాలకు భరోసా ఇచ్చారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నిలిచిపోయిన సాగునీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని, రైతులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వ్యూహాత్మక ప్రణాళికతో సాగునీరు మరియు పరిశ్రమలకు అవసరమైన నీటి సరఫరాను క్రమబద్ధీకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. తాడిపత్రి గడ్డపై నుంచి ప్రారంభమైన ఈ జల విప్లవం రాష్ట్రవ్యాప్తంగా సత్ఫలితాలను ఇస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## అమెరికా పౌరసత్వంపై ట్రంప్ సర్కార్ సంచలన వాదన

హక్కు పై డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం వినూత్న వాదనను తెరపైకి తెచ్చింది. అమెరికాలో పుట్టడం ఒక్కటే పౌరసత్వానికి ప్రాతిపదిక కాకూడదని, ఈ విధానాన్ని రద్దు చేయాలన్న తమ నిర్ణయాన్ని ట్రంప్ సర్కార్ సుప్రీంకోర్టులో గట్టిగా సమర్థించుకుంది. గత గురువారం జరిగిన వాదోపవాదనల్లో భాగంగా, ప్రస్తుతమున్న పౌరసత్వ నిబంధనలను సవరించాల్సిన అవసరం ఉందని ఫెడరల్ ప్రభుత్వం కోర్టుకు విన్నవించింది. ఈ ప్రతిపాదన గనుక చట్టబద్ధమైతే, అమెరికాలో స్థిరపడాలని భావించే వలసదారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది.అయితే, ఫెడరల్ ప్రభుత్వ వాదనలపై అమెరికా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పలు సందేహాలను వ్యక్తం చేశారు. కేవలం అమెరికాలో పుట్టడం వల్ల పౌరసత్వం రాకపోతే, సదరు బిడ్డ వారసత్వాన్ని మరియు పౌరసత్వ హోదాను ఎలా నిర్ధారిస్తారని వారు ప్రశ్నించారు. ప్రతి కేసులోనూ వలస అధికారులు ఆ శిశువు తల్లిదండ్రుల చట్టబద్ధమైన హోదాను ధృవీకరించడం ఆచరణలో ఎంతవరకు సాధ్యమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కొత్త విధానం వల్ల తనిఖీలు మరియు ధృవీకరణ ప్రక్రియ అత్యంత క్లిష్టంగా మారుతుందని, దీని అమలు తీరుపై స్పష్టత ఇవ్వాలని న్యాయమూర్తులు ప్రభుత్వ ప్రతినిధులను కోరారు. ట్రంప్ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయంపై ప్రవాస భారతీయులు తీవ్రంగా స్పందిస్తున్నారు. ముఖ్యంగా హెచ్1-బీ వీసాలపై అమెరికాలో ఉంటూ వృత్తిపరమైన సేవలు అందిస్తున్న లక్షలాది మంది భారతీయులపై ఈ ప్రభావం పడనుంది.

## తెలంగాణ ఇంటర్ బోర్డు వద్ద ఉద్రిక్తత

➢ మొదటి పేజీ తరువాయి

కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నాయకులు మాట్లాడుతూ, వేసవి సెలవుల దృష్ట్యా ప్రభుత్వం ప్రకటించిన నిబంధనలను ప్రైవేట్ కాలేజీలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో (+టా) కేవలం ప్రభుత్వ కాలేజీలకే పరిమితమైందా? అని వారు ప్రశ్నించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ, అడ్మిషన్ల పేరుతో విద్యార్థులపై ఒత్తిడి తెస్తూ క్లాసులు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలేజీల యాజమాన్యాలు లాభార్జనే ధ్యేయంగా విద్యార్థుల ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్నాయని వారు ఆరోపించారు.

ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కుతున్న ప్రైవేట్ కాలేజీల గుర్తింపును రద్దు చేయాలని, బాధ్యులైన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. ఇంటర్ బోర్డు అధికారులు ప్రైవేట్ కాలేజీల ఆగడాలను చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని విమర్శించారు. తక్షణమే తనిఖీలు నిర్వహించి అక్రమంగా నిర్వహిస్తున్న తరగతులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ బోర్డు కార్యాలయం ముందు బైఠాయించారు. విద్యార్థుల హక్కులను కాపాడే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. పరిస్థితి అదుపు తప్పుతుండటంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి నిరసనకారులను నిలువరించారు. ముట్టడికి ప్రయత్నించిన పీడీఎస్‌యూ నేతలను బలవంతంగా ఈడ్చుకెళ్లి పోలీసు వాహనాల్లోకి ఎక్కించారు. వారిని అరెస్ట్ చేసి సమీపంలోని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో పోలీసులకు మరియు విద్యార్థి నేతలకు మధ్య వాగ్వాదం జరిగింది. ముందస్తు జాగ్రత్త చర్యగా ఇంటర్ బోర్డు కార్యాలయం వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించారు. అధికారుల విధులకు ఆటంకం కలిగించవద్దని, శాంతియుతంగా సమస్యలను విన్నవించుకోవాలని పోలీసులు సూచించారు.

ప్రైవేట్ కాలేజీల వ్యవహారంపై ఇంటర్ బోర్డు అధికారులు స్పందిస్తూ.. నిబంధనలు ఉల్లంఘించే కాలేజీలపై ఇప్పటికే నిఘా ఉంచామని, ఫిర్యాదులు వచ్చిన వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన సెలవుల ఉత్తర్వులు అన్ని కళాశాలలకు వర్తిస్తాయని స్పష్టం చేశారు. అయితే, పీడీఎస్‌యూ నేతలు మాత్రం కేవలం హామీలతో సరిపెట్టకుండా క్షేత్రస్థాయిలో కఠిన చర్యలు తీసుకోవాలని పట్టుబట్టారు. ఈ ఘటనతో ఇంటర్ బోర్డు వద్ద కొద్దిసేపు కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. పరిస్థితిని గమనిస్తున్న విద్యాశాఖ ఉన్నతాధికారులు తదుపరి చర్యలపై దృష్టి సారించారు.

## 45 రోజుల కాల్పుల విరమణకు రంగం సిద్ధం?

➢ మొదటి పేజీ తరువాయి

ముమ్మరమయ్యాయి. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దళాల దాడులను ఆపి, ప్రాంతీయ శాంతిని నెలకొల్పేందుకు ఈజిప్ట్, పాకిస్థాన్ మరియు టర్కీ దేశాలు సంయుక్తంగా ఒక కీలక ప్రతిపాదనను సిద్ధం చేశాయి. ఇందులో భాగంగా కనీసం 45 రోజుల పాటు తాత్కాలిక కాల్పుల విరమణ పాటించాలని ఆ దేశాలు ప్రణాళికను రూపొందించాయి. యుద్ధ వాతావరణం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతున్న నేపథ్యంలో, ఈ 45 రోజుల విరామం ద్వారా శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయవచ్చని పశ్చిమాసియా దౌత్యవేత్తలు భావిస్తున్నారు. ముఖ్యంగా అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి రీఓపెనింగ్ అంశంపై అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర స్థాయి పోరు నడుస్తోంది. ఈ ప్రతిపాదిత ఒప్పందం ప్రకారం, కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన వెంటనే హోర్ముజ్ జలసంధిని తక్షణమే తెరిచేలా నిబంధనలు రూపొందించారు. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగాచి మరియు అమెరికా ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్‌లకు ఈ ఒప్పంద ప్రతిపాదనలు ఇప్పటికే అందినట్లు సమాచారం. అయితే, ఆర్థికంగా తమకు జరిగిన నష్టానికి హామీ లభించే వరకు వెనక్కి తగ్గేది లేదని ఇరాన్ స్పష్టం చేస్తుండగా, మరోవైపు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు జారీ చేస్తూనే ఉండటం గమనార్హం.ఈ భారీ డీల్ వెనుక పాకిస్థాన్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. పాక్ ఆర్మీ చీఫ్, ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ గత రాత్రంతా ఈ ఒప్పందంపై కసరత్తు చేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఆయన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో పాటు ఇరాన్ మంత్రి అబ్బాస్ అరగాచితో నేరుగా చర్చలు జరిపినట్లు సమాచారం. యాక్సియోస్ వెబ్‌సైట్ కథనం ప్రకారం, ఈ ఒప్పందం రెండు దశల్లో జరగనుంది. మొదటి దశలో సీజ్‌ఫైర్ ప్రకటించడం, రెండో దశలో మరో 20 రోజుల్లోపు తుది అగ్రిమెంట్‌ను కుదుర్చుకోవడం ఈ ప్రణాళికలోని ప్రధానాంశాలుగా ఉన్నాయి. ప్రతిపాదిత ఒప్పందంపై సోమవారం నాడే అధికారికంగా ఒక అగ్రిమెంట్ జరిగే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఒకవేళ ఇరాన్, అమెరికాలు ఈ తాత్కాలిక కాల్పుల విరమణకు అంగీకరిస్తే, అది పశ్చిమాసియాలో పెను వినాశనాన్ని అడ్డుకున్నట్లవుతుంది.

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

ఆదిలాబాద్, ఏప్రిల్ 6  (తరంగాలు ప్రతినిధి): తెలంగాణ అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని నియోజకవర్గాలకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బజార్‌హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో నిర్వహించిన "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి దిశగా తమ ప్రభుత్వ విధానాన్ని వివరించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ అనే తేడా లేకుండా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు లేకపోయినా, అభివృద్ధి పనుల్లో ఎలాంటి వెనుకంజ వేయలేదని స్పష్టం చేశారు. "ప్రజల అవసరాలే మాకు ప్రాముఖ్యం, రాజకీయాలు కాదు" అని ఆయన వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రస్తావిస్తూ, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను రాజకీయ భేదాభిప్రాయాలు లేకుండా అమలు చేస్తున్నామని తెలిపారు. "మేము పార్టీలను చూడలేదు, ప్రజల కష్టాలను మాత్రమే చూశాం" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

2034 నాటికి ఆదిలాబాద్ జిల్లాను దేశంలోనే ఒక ప్రముఖ పారిశ్రామిక వాడగా, పర్యాటక కేంద్రంగా, విద్యా హబ్‌గా అభివృద్ధి చేస్తామని ఆయన ఘనంగా ప్రకటించారు. జిల్లాలో అపారమైన ఖనిజ సంపద, జలవనరులు, సాంస్కృతిక వారసత్వం ఉన్నప్పటికీ గతంలో సరైన ప్రణాళికలు లేక వెనుకబడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని తెలిపారు.

ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టును తిరిగి ప్రారంభించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సాగునీటి విప్లవం తీసుకువస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రస్తుతం సర్వే పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు దిశగా ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపామని, అవసరమైన అనుమతులు త్వరలోనే పొందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడను ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసి యువతకు భారీ స్థాయిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.

విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. భూ సేకరణ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. బాసర సరస్వతి అమ్మవారి ఆలయ అభివృద్ధికి ఇప్పటికే రూ.225 కోట్లు మంజూరు చేశామని, అవసరమైతే మరిన్ని నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాల దృష్ట్యా ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా అభివృద్ధికి అన్ని వర్గాల నాయకులతో చర్చలు జరిపామని, ఇది గతంలో ఎప్పుడూ లేనిది అని పేర్కొన్నారు. సరిహద్దు సమస్యల పరిష్కారం కోసం కేంద్రం విధించిన గడువు అనంతరం ప్రత్యేక న్యాయ కమిషన్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. "జిల్లాకు ఎంత చేసినా తక్కువే. ప్రతి రెండు నెలలకు ఒకసారి ఇక్కడికి వస్తాను. వచ్చిన ప్రతిసారీ అభివృద్ధి పనులకు నిధులు తీసుకువస్తాను" అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రజల సహకారం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని, అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని కోరారు.

అనంతరం 30,149 స్వయం సహాయక సంఘాలకు రూ.53.50 కోట్ల ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. ఉత్తమ సేవలు అందించిన సర్పంచులకు ఐఎస్ఓ సర్టిఫికెట్లు, సీఎం కప్ విజేతలకు పురస్కారాలు అందజేశారు. పేదవారి కళ్లలో ఆనందం చూడడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, పాలకులుగా కాకుండా ప్రజలకు సేవకులుగా పనిచేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

THARANGALU DAILY NEWS
మంగళవారం, 07 ఏప్రిల్, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి





## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**హనుమకొండ ప్రతినిధి : 6 ఏప్రిల్, తరంగాలు :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ) ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పురోగతిపై ఆయన బీహార్ అదనపు సీఈవో ప్రశాంత్ కుమార్ తో కలసి జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కాగా జిల్లా కలెక్టరేట్ ప్రాంగణానికి చేరుకున్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి కి పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మొక్కను అందించి ఘనంగా స్వాగతం పలికారు. కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం మినీ కాన్ఫరెన్స్ హాలులో అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలలో ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ ప్రక్రియ ఎంత శాతం పూర్తయిందని ప్రధాన ఎన్నికల అధికారి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మ్యాపింగ్ శాతం తక్కువగా ఉండడానికి గల కారణాలను విచారించారు. అర్బన్ ప్రాంతాల్లో మ్యాపింగ్ వేగవంతం చేయడానికి చేపట్టిన చర్యలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అర్బన్ ప్రాంతాల్లో మున్సిపల్ బిల్ కలెక్టర్లు, సిబ్బంది సహకారంతో బూత్ లెవెల్ అధికారులతో ( బిఎల్ఓ లు ) సమన్వయం చేసుకుని మ్యాపింగ్ కొనసాగించాలని తెలిపారు. అలాగే, బూత్ లెవెల్ ఏజెంట్ల (బిఎల్ఓ లు) జాబితాను సమర్పించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులకు మరోసారి సమాచారం ఇవ్వాలని సూచించారు. బి ఎల్ ఓ లతో పాటు బి ఎల్ ఏ లు కూడా మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొనేలా చూడాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాలు, రేషన్ డీలర్ల సహకారాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఫిజికల్ ఎన్యుమరేషన్ ఫార్ముల పంపిణీని వేగవంతం చేయాలని, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో మ్యాపింగ్ శాతం పెరగాలని పేర్కొన్నారు.

జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, జిల్లాలో పరకాల మరియు వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలు ఉన్నాయని, ఇప్పటివరకు ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ ప్రక్రియ 64.88 శాతం పూర్తయిందని తెలిపారు. ఈ సమావేశంలో, మొదటిసారిగా బీహార్ రాష్ట్రంలో నిర్వహించిన ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ఎదురైన సవాళ్లు మరియు వాటిని ఎలా అధిగమించారనే అంశాలపై బీహార్ అదనపు సీఈవో ప్రశాంత్ కుమార్ వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. రవి, సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత, హనుమకొండ మరియు పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, హనుమకొండ ఏసీపీ నరసింహరావు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, సంబంధిత నియోజకవర్గాల తహసీల్దార్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు






# ఈవీఎంల సురక్షిత భద్రత నిల్వ కోసం గోదాంల ఏర్పాటు






- ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియకు రాజకీయ పార్టీలు సహకరించాలి
- హనుమకొండ సుబేదారి రెడ్ క్రాస్ సమీపంలో నూతనంగా నిర్మించిన ఈవీఎం, వివి ప్యాట్ గోదాం ను ప్రారంభించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**హనుమకొండ ప్రతినిధి,: 6 ఏప్రిల్, తరంగాలు :** రాష్ట్రంలో ఈవీఎంల భద్రతను మరింత బలోపేతం చేయడానికి నూతన గోడౌన్ నిర్మింస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. సోమవారం హనుమకొండ సుబేదారి ప్రాంతంలోని రెడ్ క్రాస్ సమీపంలో ఈవీఎంలు, వీవీప్యాట్ యంత్రాలను భద్రపరిచేందుకు నిర్మించిన నూతన గోడౌన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఈవీఎంలు, వీవీప్యాట్‌ల నిల్వ గదులను పరిశీలించారు. భవన ప్రాంగణంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ చాహత్ బాజ్ పాయితో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు.
తదనంతరం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఈ గోడౌన్ నిర్మాణం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఈవీఎంలను సురక్షితంగా నిల్వ చేయడం మరియు అన్ని భద్రతా ప్రమాణాలను పాటించడం అని తెలిపారు. ఈ గోడౌన్‌లో 24 గంటలపాటు భద్రతా ఏర్పాట్లు ఉంటాయని, పోలీస్ బందోబస్తు, సీసీటీవీ పర్యవేక్షణ వంటి అన్ని చర్యలు అమల్లో ఉంటాయని చెప్పారు. గోడౌన్‌ను ఓపెన్ చేసే ప్రతి సందర్భంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియ నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. అందువల్ల అన్ని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. త్వరలో రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియ త్వరలో ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముందు మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహించబడుతుందని, ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలోని ఓటర్ల వివరాలను సరిచూసి వారి స్థానం గుర్తించడం జరుగుతుందని వివరించారు. ఈ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని పేర్కొన్నారు. ప్రతి పార్టీ తమ తరఫున బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఓ )ను నియమించాలని సూచించారు. బిఎల్‌ఎ లు స్థానికంగా ఉండే, పోలింగ్ బూత్ పరిధిలోని వ్యక్తులే కావాలని తెలిపారు. వారికి అవసరమైన గుర్తింపు కార్డులను పార్టీలు అందించాలన్నారు. ఏవైనా సమస్యలు గమనించిన వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, గోడౌన్‌లో సీసీటీవీ, ఫైర్ ప్రొటెక్షన్ వంటి అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తిగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. షిఫ్టింగ్‌కు ముందు అన్ని రాజకీయ పార్టీలకు సమాచారం అందించనున్నట్లు పేర్కొన్నారు. ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూముల నుండి పటిష్ట భద్రత మధ్య రేపటినుంచి ఈవీఎంలను కొత్త గోడౌన్‌కు తరలించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధులు విచ్చేసి పరిశీలించాలని కోరారు. ప్రతి కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎన్నికలకు సంబంధించిన ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉన్నా నేరుగా తెలియజేస్తున్నారని, అన్ని పార్టీల నుంచి మంచి సహకారం లభిస్తున్నదని పేర్కొన్నారు. సమావేశం అనంతరం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, బీహార్ అదనపు సీఈవో ప్రశాంత్ కుమార్ లను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, అదనపు జిల్లా కలెక్టర్ ఎన్. రవి, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, తహసీల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# ఇల్లందు తాసిల్దార్ బదిలీ పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆదివాసి సంఘాలు

స్వీట్లు పంచుతున్న ఆదివాసి నేతలు



**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 6, ( తరంగాలు):** ఇల్లందు తాసిల్దార్ గా రెండు సంవత్సరాలు విధులు నిర్వహిస్తూ మండల, పట్టణ ప్రజలను అనేక రకాలుగా హింసింప చేసిన తాసిల్దార్, నేడు బదిలీపై వెళ్లడంతో హర్షం వ్యక్తం చేస్తున్న ఆదివాసి సంఘాల నేతలు. తాసిల్దార్ గా (కోట) వ్యవహార శైలి ఎక్కి దిగితే కారు ఏసీకే పరిమితమై, సమయపాలన పాటించకపోవడం, ప్రజల పట్ల అమర్యాదగా నడుచుకోవడం, ఏ సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేసుకున్న నెలలు తరబడి తిప్పిస్తూ పైశాచిక ఆనందం పొందడం, ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్న చీకటి ఒప్పందాలకు పూనుకోవడం, జిల్లా అధికారుల సూచనలు ధిక్కరించడం, షెడ్యూల్ ప్రాంతాలలో ఎన్నో ఏళ్లుగా అమాయక ఆదివాసీల భూముల కొరకు కలెక్టర్ , పిఓ, ఆర్డీవో కోర్ట్ నుండి భూములపై ఆదివాసీలు ఆర్డర్లను పొంది సంవత్సరం గడుస్తున్నా వాటిని లెక్క చేయకపోవడం. ఓ కోర్టు ఆర్డర్ను ధిక్కరిస్తే (కంటెంట్ ఆఫ్ కోర్టు) కోర్టు ధిక్కరణ అవుతుందని (కోట ) తాసిల్దార్ కి తెలవకపోవడం విడ్డూరంగా ఉందన్న సంఘాల నేతలు. నేనే రాజు నేనే మంత్రి అనుకునేలా వ్యవహరించడం. రాక్షసుడికి ఎక్కువ రాబందువుకి తక్కువగా మండల ప్రజలను పీడించి నేడు ఎట్టికేలకు ఇల్లందు తాసిల్దార్ గా బదిలీ కావడం తో ఆదివాసి సంఘాల నేతలు ఆనందోత్సవాల నడుమ సంబరాలు చేసుకుని, స్వీట్లు పంచుతూ ఆనందాన్ని వ్యక్తపరిచారు,ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగ్గెల రామస్వామి, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు పోడుగు రాంబాబు, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు సనప కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి చిమల రమేష్, మండల నాయకులు కల్తి మల్లయ్య, తాటి కృష్ణ తదితరులు ఉన్నారు.

# నూతనంగా ఎన్నుకోబడిన వార్డు మెంబర్లకు ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం




**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 6, ( తరంగాలు ):** ఇల్లందు మండలం సుదిమళ్ళ రైతు వేదిక నందు, ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 10 వరకు బాలాజీ నగర్, బోయితండ, బుజ్జాయిగూడెం, చల్ల సముద్రం, సిఎస్పి బస్తీ, ధనియాలపాడు, ఇందిరానగర్, కోమరారం, కొమ్ముగూడెం, లచ్చగూడెం పంచాయతీల కు సుదిమళ్ళ రైతు వేదికలో ఐదు రోజుల పాటు నూతనంగా ఎన్నుకోబడిన వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ధన్ సింగ్ మాట్లాడుతూ, అభివృద్ధి అనేది గ్రామపంచాయతీ స్థాయి నుంచి జరగాలి కాబట్టి,నూతనంగా ఎన్నుకోబడిన వార్డు సభ్యులకు ఐదు రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో ప్రతిరోజు పలు అంశాల గురించి వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# ప్రతి ప్రజ్ఞ మండలీ రెండు గ్రామాలు దత్తత తీసుకోవాలీ

• నరేష్ ఠాకూర్ జీ



**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 6, ( తరంగాలు):** మాతా భగవతి దేవి శర్మ జన్మ శతాబ్ది అనుయాజ ప్రశిక్షణా సంఘోష్టి ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా నారాకోడూరు లో, దక్షిణ భారతదేశ మినీ శాంతి కుంజ్ గా ప్రసిద్ధి పొందిన గాయత్రి శక్తి పీఠములో ఏప్రిల్ 5 ఆదివారం జరిగిన మాతా భగవతి దేవి శర్మ శతాబ్ది ప్రశిక్షణా సంఘోష్టి లో, అఖిల విశ్వ గాయత్రీ పరివార్ కేంద్రం శాంతికుంజ్ హరిద్వార్ ప్రతినిధి నరేష్ ఠాకూర్ జీ, తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల బాధ్యులు అశ్విని సుబ్బారావు జీ, ఎంఎస్ రాజుజీ, రమేష్ వర్మ జీ, సందీప్ జీ, శివాజీ, కుమార్ జీ, విక్రమ్జ జీ, అనిల్ జీ, మూర్తిజీలు పాల్గొని. హాజరైన వారి తో ఇంటింటా గ్రామ గ్రామాలలో గాయత్రి యజ్ఞాలు, దీప యజ్ఞాలు, సాధన, స్వాధ్యాయం , సంస్కారాలు నిర్వహించి ప్రజ్ఞా మండలీలు మహిళా మండలిలు ఏర్పాటు చేసి ప్రతి ప్రజ్ఞ మండలి రెండు గ్రామాలు దత్తత తీసుకోవాలని హాజరైన గాయత్రీ వార్ కర్తలచే సంకల్పాలు చేయించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల అన్ని జిల్లాలలోని వరిష్ట గాయత్రి పరివార్ యుగ్ నిర్మాణ్ కార్యకర్తలు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గాయత్రి పరివార్ యుగ్ నిర్మాణ్ మిషన్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ కార్యకర్తలు బాలకృష్ణ, సంజయ్, రఘు, వెంకటేష్, నాగభూషణరావు, వెంకటేశ్వర్లు, శ్రీమతులు, లతా అనిత, సుకన్య, సాయిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమాజ నిర్మాణమే లక్ష్యం





- నాణ్యమైన ఆహారం తీసుకోండి-ఆరోగ్యాన్ని కాపాడుకోండి
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ ప్రతినిధి,6 ఏప్రిల్, తరంగాలు** :నాణ్యమైన ఆహారం తీసుకోవడం ద్వారానే ఆరోగ్యకరమైన, సుస్థిరమైన జీవనం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం ఉదయం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఫుడ్ సేఫ్టీ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తా నుంచి హెడ్ పోస్టాఫీస్ సర్కిల్ వరకు 'ఈట్ రైట్ వాక్' (ఆహార భద్రతపై ప్రత్యేక దినం) వాక్థాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ దైనందిన ఆహారంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇచ్చి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.కల్తీ ఆహారం మరియు జంక్ ఫుడ్ వినియోగం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు, యువత జంక్ ఫుడ్‌కు అలవాటు పడటం వల్ల ఊబకాయం, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు వంటి సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల ప్రజలు ఆరోగ్యకరమైన, శుద్ధమైన ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకోవాలని సూచించారు."ఈట్ రైట్ -- ఫైట్ డిసీజ్", "ఈరోజు సరైన ఆహారం -- ఆరోగ్య భవిష్యత్తు" వంటి నినాదాలతో ప్లేకార్డులు ప్రదర్శిస్తూ ప్రజల్లో ఆహార భద్రతపై అవగాహన కల్పించారు. అనంతరం హెడ్ పోస్టాఫీస్ వద్ద మానవహారం నిర్వహించి, కల్తీలేని ఆహారం తీసుకుంటూ ఆరోగ్య సమాజ నిర్మాణానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ప్రజాపాలన ప్రణాళికలో భాగంగా ఆరోగ్య సమాజ నిర్మాణం లక్ష్యంగా ఈ రోజు నుంచి వారం రోజుల పాటు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఫుడ్ సేఫ్టీకి సంబంధించిన ఫిర్యాదులు లేదా సూచనల కోసం కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3424, 9885820544 ను సంప్రదించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కృష్ణమూర్తి, మౌనిక, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్రారెడ్డి, జిల్లా అధికారులు,డివై ఎస్ ఓ అనిల్ కుమార్ ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తోట పూర్ణచందర్, ఆశా వర్కర్లు,ప్రజలు పాల్గొన్నారు.

## ఇల్లందులో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 6, ( తరంగాలు ):** ఈ రోజు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇల్లందు పట్టణంలోని 14 వార్డులో స్థానిక నాయకులు బబ్లూ ఆధ్వర్యంలో. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మావునూరి మాధవ్ జెండా ఎగరేశారు. అనంతరం జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్ మాట్లాడుతూ,1980 ఏప్రిల్ 6 న స్థాపించిన బీజేపీ పార్టీ, 2 పార్లమెంట్ స్థానాలతో ప్రారంభించిన ప్రస్తానం నేడు 19 రాష్ట్రాలలో ప్రభుత్వం ఏర్పాటుచేసి కేంద్రంలో అధికారం చేపట్టి సబ్ కా సాత్,సబ్ కా వికాస్, సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్ తో పాలన సాగిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఉందని అన్నారు.వచ్చే ఎన్నికల్లో తెలంగాణ లో కూడా బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపి కృష్ణ,మండల ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్,రజత్ కోరి,దినేష్ లోథ్,కమలేష్,శివం,ప్రశాంత్,విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

•పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు ఏప్రిల్ 6 తరంగాలు**

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ దేయమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 135 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకం కింద మంజూరైన రూ.1,35,15,666 లక్షల విలువచేసే చెక్కులను అందజేశారు. పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు.తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్,ఆయా గ్రామాల సర్పంచ్లతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి పథకం అండగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం వినూత్నమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు. పార్టీల కచ్చితంగా సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్,కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మహిళ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగళి ఉష, కౌన్సిలర్లు ఆయా గ్రామాల సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## జప్తి వీరప్పగూడెం గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి

• గ్రామ సర్పంచ్ అందుగుల వెంకటయ్య

**నల్లగొండ అర్బీ, ఏప్రిల్ 6, తరంగాలు :**

జప్తి వీరప్పగూడెం గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ అందుగుల వెంకటయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గ్రామ సర్పంచి గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు . గ్రామంలో ఒక వెయ్యి 1044 ఓట్లు ఉన్నాయని అన్నారు. గ్రామంలో వీధిలైట్లను ఏర్పాటు చేశామని అన్నారు.85 వరకు వీధి కుక్కలను పట్టుకొని దూర ప్రాంతాలకు తీసుకెళ్లి వదిలిపెట్టమని అన్నారు.గ్రామ ప్రజలకు తాను 24 గంటలు అందుబాటులో ఉంటున్నానని అన్నారు. గ్రామంలో ఎలాంటి నీటి సమస్య లేదన్నారు .ఆసరా పెన్షన్ లు ఇంకా 49 మందికి ఇప్పించాల్సిన అవసరం గ్రామంలో ఉందన్నారు. గ్రామంలో 49 వరకు ఇందిరమ్మ ఇండ్లువచ్చాయని అన్నారు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు.



## ప్రజావాణి వినతులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలి

•వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద



**వరంగల్ ప్రతినిధి,ఏప్రిల్ 06,తరంగాలు** : జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి దరఖాస్తులు సమర్పించారు.ఈ సందర్భంగా సమర్పించిన వినతిపత్రాలను పరిశీలించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో దరఖాస్తుదారుల సమక్షంలోనే చర్చించి సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు.ప్రజావాణిలో అందిన వినతులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 150 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు చెందినవి 58, జీడబ్ల్యూఎంసీ ( జి డబ్ల్యు ఎం సి )కి చెందినవి 27, ఇతర శాఖలకు సంబంధించినవి 65 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు.రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చిన నేపథ్యంలో, వాటిని సంబంధిత తహసీల్దార్లకు ఎండార్స్ చేసి త్వరితగతిన పరిష్కారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ ప్రజావాణిలో వినూత్నంగా, దరఖాస్తుదారుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు జూమ్ వీడియో కాల్ ద్వారా సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలతో కలెక్టర్ సమన్వయం చేసి, దరఖాస్తుదారుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపట్టారు.అదేవిధంగా, వృద్ధులకు సంబంధించిన దరఖాస్తులను శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖతో పాటు సఖి సెంటర్ కోఆర్డినేటర్ శ్రీలతకు పంపించారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు.ప్రజావాణికి వచ్చే దరఖాస్తుదారులకు సహాయార్థం, రిటైర్డ్ సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసి, వారి సమస్యలను తెలుసుకుని లిఖితపూర్వకంగా దరఖాస్తులు తయారు చేసి అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి ఆలస్యమవడంతో, దరఖాస్తుదారులకు అరటిపండ్లు మరియు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. దీనిపై దరఖాస్తుదారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, వై.వి. గణేష్, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, డీఎంహెచ్ఓ డా. సాంబశివరావు, డీపీఓ కల్పన, విద్యాశాఖ అధికారులు, తదితర జిల్లా అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో అన్న ప్రసన్న కార్యక్రమం చేపించిన సర్పంచ్ సుభాష్

**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 6,(తరంగాలు):** మండలం లోని షాపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం లో పడాల కన్నయ్య కు అన్న ప్రసన చేపించిన సర్పంచ్ శుభష్ చంద్రబోస్. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ బాలింతలు పిల్లలు , తదితరులు పాల్గొన్నారు.



## బహుజన ఓరుగల్లు పోరు గర్జన సభ విజయవంతం చేయాలని బీఎస్పీ పిలుపు

•తొర్రూర్ పట్టణ కేంద్రంలో బహుజన ఓరుగల్లు -పోరు గర్జన సభ కరపత్రాల ఆవిష్కరణ



**తొర్రూర్ ఏప్రిల్ 6 తరంగాలు**

ఏప్రిల్ 14న వరంగల్‌లోని కేడీసీ గ్రౌండ్‌లో నిర్వహించనున్న బహుజన ఓరుగల్లు పోరు గర్జన సభను విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఇదునూరి ప్రసాద్ ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు నీర్మాల రత్నం,జనగామ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ హాజరై బహుజన ఓరుగల్లు పోరుగర్జన సభ కరపత్రం ఆవిష్కరించి, సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర నాయకులు నీర్మాల రత్నం మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు సాధించడానికి బహుజనుల ఐక్యత అత్యంత కీలకమని తెలిపారు.ఈ బహుజన ఓరుగల్లు పోరు గర్జన సభ ద్వారా బహుజన శక్తిని ఏకీకృతం చేసి,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు.అనంతరం జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఛలో వరంగల్ సభను చారిత్రాత్మకంగా విజయవంతం చేయడానికి జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలన్నారు.గ్రామ స్థాయి నుండి పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి,భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.అలాగే ప్రస్తుత ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ బీఎస్పీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వేదికగా ఈ సభ నిలుస్తుందని తెలిపారు. బహుజనుల హక్కుల సాధనకు ఈ సభ ఒక కీలక మలుపు అవుతుందని స్పష్టం చేశారు.

## మహంకాళి గూడెం గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి

గ్రామ సర్పంచ్ దాస్ నల్లగొండ అర్బీ,

**ఏప్రిల్ 6, తరంగాలు:**

మహంకాళి గూడెం గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ దాస్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో 600 ఓట్లు ఉన్నాయని అన్నారు . తాను ఒక ఓటు మెజారిటీతో గెలిచానని అన్నారు. ప్రస్తుత వేసవికాలంలో గ్రామంలో ఎలాంటి త్రాగునీటి సమస్య లేదని అన్నారు.తమ గ్రామానికి ఒకటి కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదని అన్నారు.ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించడానికి కృషి చేస్తానని అన్నారు.



# రవీంద్రభారతిలో ఘన సత్కారం - దళితరత్న అవార్డు అందుకున్న కోటపాటి రుక్మారావు





**ఖమ్మం జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ ఏప్రిల్ 6**
హైదరాబాద్‌లోని ప్రసిద్ధ సాంస్కృతిక వేదిక రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కోటపాటి రుక్మారావు "దళితరత్న అవార్డు" అందుకొని గౌరవ క్షణాన్ని సొంతం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మరియు బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న శాఖ అడిషనల్ డైరెక్టర్ సి. శ్రీధర్ మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న వారిని గుర్తించి సత్కరించడం గొప్ప విషయం అని అన్నారు. విద్యాభివృద్ధి, సామాజిక చైతన్యం, యువతలో విలువల పెంపుదల వంటి రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న వ్యక్తులకు ఇలాంటి అవార్డులు ప్రోత్సాహాన్నిస్తాయని పేర్కొన్నారు. కమిటీ కో-కన్వీనర్ దొమ్మాటి సుదర్శన్ బాబు మాట్లాడుతూ, రుక్మారావు గత 15 సంవత్సరాలుగా దళితుల విద్యా అభివృద్ధి, హాస్టల్ విద్యార్థుల సంక్షేమం, సామాజిక అవగాహన కార్యక్రమాలు, యువతకు మార్గనిర్దేశం వంటి రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ సేవలకు గుర్తింపుగానే ఆయనకు దళితరత్న అవార్డు లభించడం గర్వకారణమని అన్నారు. అవార్డు స్వీకరించిన అనంతరం రుక్మారావు మాట్లాడుతూ, ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా హాస్టల్ విద్యార్థుల సంక్షేమం, సమాజ సేవలో మరింత కట్టుబాటుతో పనిచేస్తానని, "పే బ్యాక్ టు ద సొసైటీ" నినాదంతో ముందుకు సాగుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, ప్రముఖులు పాల్గొన్నారు. రుక్మారావు అవార్డు అందుకోవడం పట్ల వివిధ వర్గాల నుండి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

## శూన్య పహాడ్ గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి

- గ్రామ సర్పంచ్ రమావత్ నిమా నాయక్




**నల్గొండ అర్బీ, ఏప్రిల్ 6,తరంగాలు :** శూన్య పాడు గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తానని ఆ గ్రామ సర్పంచ్ రమావత్ నిమా నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గ్రామ సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తమ పూర్వీకుల కాలం నుండి గ్రామంలో ప్రజాప్రతినిధులుగా పనిచేస్తూ ప్రజలకు సేవ చేస్తున్నామని అన్నారు. తాను కూడా ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని అన్నారు. మొదటి విడతలో తమ గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదని ,రెండో విడతలో ఇళ్లను మంజూరు చేస్తానని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హామీ ఇచ్చారని అన్నారు. గ్రామంలో ఎవరు నీటి బోర్లు వేసుకున్న వారికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తాను చేస్తున్నానని అన్నారు. రానున్న కాలంలో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న 10 వార్డులు కూడా తమ పార్టీ నాయకులే గెలవడం జరిగిందని అన్నారు . ఏప్రిల్ 14వ తేదీన నిర్వహించే అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లావుడియా కృష్ణ,రమావత్ దశ్రు పాల్గొన్నారు.

## ఉద్యోగ,ఉపాధి కై యువత ఉద్యమించాలి

- డ్రగ్స్, మాదకద్రవ్యాలు, బెట్టింగ్ యాప్ లను అరికట్టాలి
- పివైఎల్ రాష్ట్ర కోశాధికారి డి రవి



**నల్గొండఅర్బీ, ఏప్రిల్ 6 తరంగాలు :**
నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో, డ్రగ్స్ మాదకద్రవ్యాలు, మద్యపానం, బెట్టింగ్ యాప్ లు అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్ర కోశాధికారి డి రవి విమర్శించారు. నకిరేకల్ పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవన్లో సోమవారం జరిగిన పివైఎల్ నల్గొండ జిల్లా కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి రవి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి నేడు నిరుద్యోగులను మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కోచింగ్ సెంటర్లో వేలకు వేల రూపాయలు ఫీజులు కట్టి కోచింగ్లు తీసుకుంటూ పట్టణాలలో రూమ్ లు అద్దెకు తీసుకొని నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం నిరాశ మిగిలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి రాష్ట్రంలోని ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులను భర్తీ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్, మాదకద్రవ్యాల చలామణి రోజురోజుకు పెరిగిపోతుందని వాటిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం, నిఘా పోలీస్ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల మూలంగా యువత చెడు వ్యసనాల బారిన పడి నేరాలు,హత్యలు,అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. బెట్టింగ్ యాప్ ల మూలంగా అప్పుల పాలై యువత ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఇలాంటి యాప్ లను వెంటనే నియంత్రించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, డ్రగ్స్, మాదకద్రవ్యాలు, బెట్టింగ్ యాప్లను నియంత్రించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు మామిడోజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బి.వి. చారి, సభ్యులు బండారు వెంకన్న, గంగనబోయిన వీరాంజనేయులు, అనిల్ సైదులు పాల్గొన్నారు.

# వేయి స్తంభాల ఆలయ అభివృద్ధికి రూ.14.44 కోట్లు

- మరో కీలక మైలురాయి సాధించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- చారిత్రక ఆలయానికి కేంద్రం నుంచి భారీ నిధులు
- ఎంపీ డా.కడియం కావ్య పట్టుదలతో కాకతీయుల వైభవానికి పునర్జీవం
- పలుమార్లు కేంద్ర మంత్రిని కలిసి విజ్ఞప్తి చేసిన ఎంపీ డా. కడియం కావ్య -- చివరకు ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు
- కేంద్ర మంత్రికి, పురావస్తు శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య.



**హన్మకొండ ప్రతినిధి, ఏప్రిల్ 6,తరంగాలు :** వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మరో కీలక మైలురాయిని సాధించారు. చారిత్రక ప్రాధాన్యం కలిగిన హనుమకొండలోని రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల గుడి అభివృద్ధి కోసం కేంద్రం నుంచి భారీ నిధులు మంజూరు కావడంలో ఎంపీ డా.కడియం కావ్య కృషి ఫలించింది. వేయి స్తంభాల ఆలయం, అదే ప్రాంగణంలోని కల్యాణ మండపం అభివృద్ధి, విస్తరణతో పాటు మిగిలిపోయిన పునరుద్ధరణ పనుల కోసం రూ.14.44 కోట్ల నిధులు మంజూరు చేయించడంలో ఎంపీ కడియం కావ్య కీలక పాత్ర పోషించారు. ఈ నిధులతో కాకతీయుల కాలం నాటి శిల్ప వైభవాన్ని తిరిగి తీసుకురావడమే లక్ష్యంగా పనులు చేపట్టనున్నారు. గతంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను పలుమార్లు కలిసి, వేయి స్తంభాల గుడి అభివృద్ధి అవసరాన్ని వివరిస్తూ ఎంపీ చేసిన నిరంతర ప్రయత్నాలే ఈ ఫలితానికి కారణం అయ్యాయి. గతంలో పురావస్తు శాఖ అధికారులతో కలసి స్వయంగా ఆలయాన్ని సందర్శించి, పునరుద్ధరణ అవసరాలను అధ్యయనం చేసిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వెంటనే కేంద్రానికి ప్రతిపాదనలు సమర్పించారు.
ఇటీవల కేంద్ర పురావస్తు శాఖ పనులకు టెండర్లు పిలవడంతో పనులు ప్రారంభానికి రంగం సిద్ధమైంది. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌తో పాటు పురావస్తు శాఖ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి, ఆలయానికి పూర్వ వైభవం తీసుకురావాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. గత ఏడాది కేంద్ర మంత్రిని కలిసి సుమారు రూ.15 కోట్ల నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేసిన విషయం గుర్తు చేస్తూ, అందుకు సానుకూలంగా స్పందించిన కేంద్రం రూ.14.44 కోట్లు కేటాయించడం వరంగల్ అభివృద్ధికి శుభసూచకమని పేర్కొన్నారు. కాకతీయుల శిల్ప కళా సంపదకు ప్రతీకగా నిలిచిన వేయి స్తంభాల గుడి అభివృద్ధి ద్వారా పర్యాటక రంగం మరింతగా అభివృద్ధి చెందడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. "వారసత్వాన్ని కాపాడుతూ అభివృద్ధి" అనే లక్ష్యంతో ముందుకు సాగుతూ వరంగల్ లో నూతన ప్రాజెక్టుల సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్యకు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## స్వాతంత్ర్య సమరయోధులు బీటీ రణదివే కు నివాళులర్పించిన -సిఐటియు

**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 6, ( తరంగాలు ):** స్వాతంత్ర్య సమరయోధులు, సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు వస్త్ర పరిశ్రమ గిరిని కామ్ గార్ ఫెడరేషన్, జిఐపీ రైల్వే మెన్స్ యూనియన్ వ్యవస్థాపకులు బాల చంద్ర త్రయంబక్ రణదివే (బీటీఆర్) 36వ వర్ధంతి సందర్భంగా, ఇల్లందు సిఐటీయు కార్యాలయం లో బీటీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ, భారత దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో బీటి రణదివే బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడారని, నాడు బొంబాయి వస్త్ర పరిశ్రమ కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతేకంగా పరిశ్రమలో గిరిని కామ్ గార్ యూనియన్ స్థాపించి కార్మికుల రక్షణ,హక్కుల కోసం పోరాడారని అన్నారు. జీఐపీ రైల్వే మెన్స్ యూనియన్ స్థాపించి రైల్వే కార్మికులకు బోనస్ ఇతర సదుపాయాలుఅసాధించారని, 1946 లో నౌకా దళ తిరుగుబాటుకు మద్దతుగా సార్వత్రిక సమ్మె చేశారని,రైతాంగ బిడ్డలుగా కార్మిక వర్గం కార్మిక కర్షక మైత్రి కొనసాగాలని ఆనాడే ఆకాంక్షించారని అన్నారు. 1962 చైనా భారత్ యుద్ధ సమయం లో జైలు జీవితం గడిపారని, సామాజిక న్యాయం కోసం అనేక సామాజిక ఉద్యమాలు చేసిన ఘనుడు బీటీఆర్ అని అన్నారు. నేటి నుండి అంబేత్కర్ జయంతి వరకు సిఐటియు సామాజిక వారోత్సవాలు నిరహిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో ఆలేటి కిరణ్ కుమార్,తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, నాగరాజు, వీరయ్య, లక్ష్మీ నారాయణ, మాన్సింగ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉదారత చాటుకున్న తాండ్ర గ్రామ సర్పంచ్ కాయితీ ఆశదీప్ రెడ్డి

**యువతకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తా**

**కల్వకుర్తి ఏప్రిల్ 06తరంగాలు ప్రతినిధి**
కల్వకుర్తి నియోజకవర్గం లోని తాండ్ర గ్రామంలో నలుగురికి ఆదర్శంగా నిలుస్తూ తాండ్ర అభివృద్ధి దేయంగా ముందుకు వెళ్తున్న వ్యక్తి తాండ్ర సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి తాండ్ర గ్రామంలో గ్రామానికి చెందిన రజక వృత్తిదారుడు చాకలి తిక్కయ్య ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అతనికి జీవనోపాధి మెరుగుపడాలనే ఉద్దేశంతో శనివారం సర్పంచ్ కాయితీ ఆశాదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఐరన్ బాక్స్‌ను అందజేశారు. అండగా నిలవడం కులవృత్తులపై ఆధారపడి జీవించే వారికి చిన్నపాటి సహాయం చేసినా వారి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. తనకు ఐరన్ బాక్స్ అందజేసి చేదోడువాదోడుగా నిలిచినందుకు లబ్ధిదారుడు తిక్కయ్య సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి కు మరియు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ప్రజావాణి దరఖాస్తులకు తక్షణ పరిష్కారం అధికారులకు కలెక్టర్ అంకిత్ కఠిన ఆదేశాలు



**భద్రాద్రి జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ ఏప్రిల్ 6**
జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును నిర్దిష్ట గడువులో పరిష్కరించేందుకు వేగవంతమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రజల వినతులను స్వయంగా స్వీకరించి, సంబంధిత శాఖలకు ఎండార్స్ చేస్తూ వెంటనే నివేదికలు ఇవ్వాలని సూచించారు. వికలాంగ పెన్షన్, భూమి పట్టాలు, రేషన్ కార్డులు, వైద్యశాల ఏర్పాటు, ఉపాధి వంటి సమస్యలపై వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ఉండకూడదని, బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. అలాగే పాఠశాలలు, వసతి గృహాల్లో ఆహారం నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్రీడా దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమం






**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 6,(తరంగాలు)**:మండలం లోని కునూర్ గ్రామం లో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూనూరు యందు ప్రపంచ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు ఉపాధ్యాయులు యోగా అభ్యసనము చేసినారు.
పీఎం శ్రీ బడ్జెట్ క్రింద 100 యోగ మాట్స్ కొనుగోలు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి పర్వాజ్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా యోగ ను పాఠశాలల్లో ప్రవేశపెట్టడం, హానరోరియం కూడా ఇవ్వడం వల్ల యోగా ఇన్స్ట్రక్టర్ గా చందా సాంబరాజు ను నియమించడం జరిగింది. ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ ఆధ్వర్యంలో సాంబరాజు పిల్లలకు ఉత్తమ శిక్షణ ఇస్తున్నారు. ప్రపంచ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని కొత్తగా వచ్చిన యోగ మాట్స్ ను ప్రారంభించడం కూడా గొప్ప శుభారంభం ప్రత్యేకంగా ఉందని కూనూర్ హెడ్ మాస్టర్ పర్వాజ్ తెలిపారు. భవిష్యత్తులో మంచి యోగ శిక్షణ నిచ్చి జనగామ జిల్లాలో కూనూరు పాఠశాలను అగ్ర భాగాన నిలపాలని ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ మరియు ఇన్స్ట్రక్టర్ చందా సాంబరాజును ప్రధానోపాధ్యాయులు పర్వాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రామమూర్తి, స్వరూప రాణి,విజయశ్రీ,కవిత, సిరాజుద్దీన్, సుచరిత,సరళ,రాణి, నాగార్జున, సురేందర్,జై సింగ్ రాథోడ్, సబేరాబేగం, రాంబాబు,శిరీష, శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనాథ్, డ్రాయింగ్ మాస్టర్ విజయ్ కుమార్, బ్యూటిషన్ శారద, కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ అశ్విని, తదితర ఉపాధ్యాయులు యోగ సాధన చేసి విద్యార్థులను ప్రోత్సహించినారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పై కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

- కంది కృష్ణారెడ్డి వి దిగజారుడు రాజకీయాలు
- బి ఆర్ ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్



**తరంగాలు, ఏప్రిల్:06, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**
చెన్నారావుపేట మండలం బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిని విమర్శించే హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదని, పెద్ది సుదర్శన్ రెడ్డి పై కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని, కంది కృష్ణారెడ్డివి దిగజారుడు రాజకీయాలని, నిజానిజాలు ప్రజలకు తెలుసు ప్రజలే త్వరలో కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెబుతారన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది పై కాంగ్రెస్ నాయకులు కంది కృష్ణారెడ్డి చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే తప్పుడు ప్రచారం చేస్తున్నారని సోషల్ మీడియా ఇన్చార్జ్ బోడ మురళి నాయక్ తీవ్రంగా ఖండించారు. అప్పట్లో కొబ్బరికాయ కొట్టింది మీరు కాదా గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కంది కృష్ణారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడిగా ఉండి మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తో కలిసి గ్రామాల్లో, తండాల్లో తిరిగిన విషయం అందరికీ తెలిసిందేనని గుర్తు చేశారు. శ్రీలక్ష్మి బోర్ వెల్స్ ద్వారా 142 బోర్లు వేయించినప్పుడు కృష్ణారెడ్డి స్వయంగా కొబ్బరికాయలు కొట్టారని అప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడు ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. 2016 –17 లో వేయించిన బోర్లకు సంబంధించిన బిల్లు సుమారు 93 లక్షల రూపాయలు అయితే, ఇప్పుడు అది 15 కోట్లు ఎలా అయిందో కృష్ణారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏదైనా సరే పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాల్సిన బాధ్యత పాలకులపై ఉంటుందని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి కృష్ణారెడ్డి చొరవ తీసుకొని ఆ బిల్లులను పాస్ చేయించి బాధితులను ఆదుకోవాలి తప్ప, బురద జల్లడం సరికాదన్నారు. ప్రజా నాయకుడిగా వ్యవహరించండి గత ప్రభుత్వంలో మంజూరు కానీ బిల్లులను కూడా బి.ఆర్.ఎస్ హయాంలోనే పరిష్కరించిన సందర్భాలు ఉన్నాయని, కనీస అవగాహన కృష్ణారెడ్డికి లేకపోవడం విచారకరమని బోడ మురళి నాయక్ ఎద్దేవా చేశారు. ఏ ప్రభుత్వంలో ఉన్న ప్రజలకు మంచి జరిగేలా పోరాడే వాడే నిజమైన ప్రజా నాయకుడని, కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. మా నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఎవరికి అన్యాయం చేసే వ్యక్తి కాదని, అందరినీ అక్కున చేర్చుకునే గుణం ఆయనదని ఈ సందర్భంగా కొనియాడారు.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకటరమణ






**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 6,తరంగాలు** : రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాల మేరకు బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి జిల్లా కార్యాలయంలో మరియు 43వ డివిజన్ నాయుడు పంపు దగ్గర బీజేపీ పార్టీ జెండాను జిల్లా బిజెపి అధ్యక్షుడు గంటా రవి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడితో పాటు రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బన్న ప్రభాకర్ , శ్రీ భకం హరి శంకర్ , రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మల్లాది తిరుపతిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ రంజిత్, సిద్ధం నరేష్ , మాజీ జిల్లా

## జిల్లా అధికార ప్రతినిధి అంబటి మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షల వెల్లువ



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్.06,తరంగాలు**:జిల్లా కాంగ్రెస్ కమిటీని విస్తరించిన నేపథ్యంలో కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురానికి చెందిన అంబటి మహేందర్ రెడ్డి కి కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బాధ్యతలు ఇవ్వడం జరిగింది. అందుకుగాను భూక్యారం తండా గ్రామపంచాయతీ,సప్పుడు గుట్ట తండా జిపి సంబంధించిన కాంగ్రెస్ నాయకులు శాలువాతో అంబటి మహేందర్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సప్పుడు గుట్ట తండ సర్పంచ్ బానోతు బద్రు నాయక్, జాటోత్ రమేష్, జాటోత్ సంతోష్, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు. కాగా అంబటి మహేందర్ రెడ్డి గతంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా సేవలందించారు

## మలేరియా వాహక నిర్ధారణ సర్వే అమలును పరిశీలించిన జిల్లా మలేరియా అధికారి - రజిని



**తరంగాలు, ఏప్రిల్ :06, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం నర్సంపేట డివిజన్ లోని ఖానాపురం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్దమ్మ గడ్డ, తండా గ్రామాలలో మలేరియా వాహక నిర్ధారణ సర్వే కార్యక్రమం చేపట్టడం జరిగింది. గత ఏడాది మలేరియా కేసులు నమోదైన ప్రాంతాలలో మలేరియా వాహక నిర్ధారణ సర్వే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే మరియు ఆర్ డి టి కిట్స్ ద్వారా రక్త పరీక్షలు నిర్వహించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి రజిని సందర్శించి ఫీవర్ సర్వే మరియు రక్త పరీక్షలను, సర్వే అమలును పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. మలేరియా అధికారి రజిని మాట్లాడుతూ గత ఏడాది జిల్లాలో మలేరియా కేసులు నమోదైన ప్రాంతాలలో ముందు జాగ్రత్త చర్యలో భాగంగా, గత అనుభవాల దృష్ట్యా మలేరియా వాహక నిర్ధారణ పరీక్షలు ఖానాపురం సబ్ సెంటర్ పరిధిలోని పెద్దమ్మగడ్డ, తండా లో చేపట్టడం జరిగిందని వైద్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి జ్వర సర్వే మరియు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాలని ప్రజలకు కీటక జనిత వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని తెలియజేశారు. నీరు నిలువ ఉన్న ప్రాంతాల్లో యాంటీ లార్వా ఆపరేషన్ చేపట్టాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే పాటించాలని, ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వారానికి రెండుసార్లు డ్రై డే పాటించాలని కోరారు. నేడు సుమారు 166 మందికి మలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ నంద, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ పాలకుర్తి సదానందం, హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ లు గజ్జెల కుమార్, గొడిశాల భాస్కర్, ఏ ఎన్ ఎం లు పరోష్ని, రాగం సునీత, జ్యోతి, ప్రతిభ, రమ్య, ఆశాలు సబిత, పద్మజ పాల్గొన్నారు.



# పాలేరు పంచాయతీలో ఏం జరుగుతోంది






- లంచం తీసుకుని కూడా తప్పించుకునే ప్రయత్నం
- జిల్లా అధికారులు విచారణకు ఆదేశం..
- మంత్రి పొంగులేటిని కలిసేందుకు సిద్ధమవుతున్న గ్రామస్తులు
- కంచే చేను మేసినట్లు గ్రామస్తుల్లో ప్రచారం
- ఈ కార్యదర్శి మాకొద్దు అంటున్న గ్రామస్తులు
- విచారణలో తేలనున్న నిజానిజాలు..
- పారదర్శకంగా విచారణ చేపట్టాలని గ్రామస్తుల డిమాండ్

**పాలేరు ఆర్సీ, ఏప్రిల్ 6 (తరంగాలు :** కూసుమంచి మండలం పాలేరు గ్రామ కార్యదర్శి వ్యవహరిస్తున్న తీరు దొంగే దొంగ..దొంగ అన్నట్లు ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలోని ఓ ఇంటి నెంబర్ మ్యూటేషన్ వ్యవహారంలో లంచం తీసుకున్నట్లు ప్రత్యక్షంగా బాధితులే తెలియజేసిన వ్యవహారంలో తాను సుద్ధపూసనని, నిరూపించుకునేందుకు ఆయన బండారాన్ని బట్టబయలు చేసిన వారినే దొంగలుగా చూపించేందుకు ఒడిగట్టిన వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సదరు పంచాయతీ కార్యదర్శి గ్రామానికి చెందిన ముగ్గురు అక్కా చెల్లెళ్ల వద్దనుంచి ఒక్కొక్కిరనుంచి రూ. 6వేలు మొత్తం 18వేలు తీసుకుని వారికి ఇంటినంబర్ వచ్చేందుకు పంచాయతీ రికార్డులలో పేరు ఎక్కించాడు. ఇదే వ్యవహారం ఆనోట ఈనోట విలేకరులకు తెలియడంతో సదరు వ్యవహారంపై విలేకరులే తనను డబ్బులు డిమాండ్ చేశారని తనతప్పు కప్పిపుచ్చుకునేందుకు పాలకవర్గం సభ్యుల మద్దతు కూడగట్టుకునేందుకు వెనకాడని పరిస్థితి నెలకొంది.

**కంచే చేను మేస్తే కాపు ఏమి సేయు..?**

పంచాయతీ అభివృద్ధికి కార్యదర్శి మొక్కవోని దీక్షతో ప్రతి పైసా పంచాయతీ అకౌంట్లో జమచేయాలి. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన నిర్వహిస్తుంటే పాలేరు గ్రామంలో అందుకు భిన్నంగా పరిపాలన కొనసాగటం విడ్డూరంగా ఉంది. దీపం ఉండగానే ఇళ్లు చక్కబెట్టుకోవాలనే సూత్రం పాటిస్తూ పంచాయతీ కార్యదర్శి తనపని తాను కానివ్వడం పలు విమర్శలకు తావిస్తుంది. ప్రతినిత్యం ప్రజలకు ప్రభుత్వం ప్రకటించిన విధివిధానాలప్రకారం సేవచందించాల్సిన పంచాయతీ కార్యదర్శి సొంత లాభమే ధ్యేయంగా లంచావతారం ఎత్తడం ఏంటని గ్రామస్తులు ముక్కున వేలేసుకుంటున్నారు.

**మంత్రి ఇలాఖాలో ఖంత్రి కార్యదర్శి..?**

పంచాయతీ కార్యదర్శుల విషయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యక్షంగా ఆదేశాలు జారీ చేసిన వ్యవహారాన్ని తుంగలోతొక్కి పాలేరు కార్యదర్శి వ్యవహరించిన తీరు పలు విమర్శలకు తావిస్తోంది. నిబంధనలకు వ్యతిరేకంగా లంచం తీసుకుని పనిచేస్తున్నాడని ఇంకొందరు గ్రామస్తులుకూడా మంత్రిని నేరుగా కలిసేందుకూ సమాయత్తం అవుతున్నట్లు సమాచారం. ఏదిఏమైనా పాలేరు పంచాయతీ కార్యదర్శి తీరుపై మండలవ్యాప్తంగా చర్చ రచ్చకెక్కడం కొసమెరుపు.

**ఎంపీవో రాజారావు వివరణ...**

ఇదే విషయంపై ఎంపీవోను నేరుగా కలిసి వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. అధికారులు ఆదేశించిన విధంగా విచారణ చేపట్టి నిజానిజాలు తేల్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్ల నిర్వహణకు పకడ్బందీ చర్యలు,

- జిల్లాలో (204) ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు,
- రబీ 25-26 సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు,
- సిఎంఆర్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలి,
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,ఏప్రిల్. 0 6, తరంగాలు:**ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో (204) కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సిఎంఆర్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు,సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులు, మిల్లర్లు, కాంట్రాక్టర్లతో రబీ 25–26 సీజన్ ధాన్యం కొనుగోళ్ల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ సీజన్లో సుమారు 2 లక్షల 60 వేల ధాన్యం వచ్చే అవకాశం ఉందని అందుకు తగిన విధంగా జిల్లా యంత్రాంగం అన్ని విభాగాలు డిఆర్డిఏ, ఐకెపి, సహకార, వ్యవసాయ, రెవెన్యూ పోలీస్, మెప్మా, గిరిజన కార్పొరేషన్ అధికారులు సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉన్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లాలో కొనుగోళ్లను నిర్వహించడం జరుగుతుందని అన్నారు, వచ్చే వారం నుండి జిల్లాలో కొనుగోలను ప్రారంభించడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని మౌలిక వసతులు త్రాగునీరు, టెంట్, టాయిలెట్, చైర్స్, వైద్య శిబిరాలు, కల్పించడం జరుగుతుందని, జిల్లాలో డిమాండ్కు అనుగుణంగా గన్ని సంచులు, టార్పాలిన్లు, వేయింగ్ మిషన్లు, ప్యాడి క్లీనర్స్, సిద్ధంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, కొనుగోలు చేసిన ధాన్యాన్ని రవాణా చేయు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు,జిల్లాలో ఐకెపి (52), ప్రాథమిక వ్యవసాయ సహకార శాఖ (143), గిరిజన కార్పొరేషన్ కోపరేటివ్ సంస్థ (8), మెప్మా (1), మొత్తం (204), కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, జిల్లాలో సీఎంఆర్ డెలివరీ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయుటకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఎస్ఓ రమేష్, డీఎం సివిల్ సప్లై నరసింహారావు, మార్కెటింగ్ డిఎం వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ ఏడిఏ మురళి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, మెప్మా ప్రాజెక్ట్ అధికారిణీ విజయ, అన్ని విభాగాల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బైక్ ర్యాలీ, జెండావిష్కరణ





**తొర్రూర్ ఏప్రిల్ 6 తరంగాలు**

భారతీయ జనతాపార్టీ ( బీజేపీ)47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తొర్రూరు రూరల్ మండలంలోని అమ్మాపురం గ్రామంలో బీజేపీ మండలం అధ్యక్షుడు గట్టు రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.స్థానిక శివాజీ చౌక్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన బీజేపీ జెండావిష్కరణ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర పూర్వ కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బీజేపీ జెండా ఎగురవేశారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎ ం ద ం లో కార్యకర్తల,నాయంకుల బలిదానాల పునాదులపై నిర్మితమై,ఏకాత్మతా మానవతా వాదం,అంత్యోదయ సిద్దాంతాలు ఆలంబనగా, క్రమశిక్షణ, అకుంఠిత దీక్ష,అంకిత భావానికి, ప్రతిరూపమై, దేశాభివృద్ధి మంత్రంలో నిరంతరం నిమగ్నమై నేడు ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా అవతరించిన బీజేపీ కార్యకర్తలుగా అందరికీ గర్వ కారణం అని,నవ భారత నిర్మాణం లో ప్రతీ ఒక్కరూ విధిగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.వాజ్ పాయ్, అద్వానీ ల చేతిలో పురుడోసుకున్న బీజేపీ నేడు నరేంద్ర మోడీ,అమిత్ షా ల సమర్థవంతమైన నాయకత్వం లో ధేశంలో మూడోసారి అధికారంలో కొనసాగుతూ ఇరవై రెండు రాష్ట్రాల్లో బీజేపీ తన మిత్ర పక్షాలతో అధికారంలో కొనసాగుతూ రాబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సర్వ శక్తులు ఒడ్డి క్రృషి చేస్తోందని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, అమ్మాపురం గ్రామ ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గుండా సురేష్,కార్యక్రమ కన్వనర్ ఊర కేశవ్, వార్డు మెంబర్స్ గంధం యాకమ్మ,పురాణపు బాబా మహేష్,సిరిపాటి స్వామి, కడెం పాండు, కిన్నెర రాజ్ కుమార్,సిరిపాటి మహేష్,ఆకాశ్, గురుస్వామి, భద్రయ్య,లాలయ్య, సైదులు ప్రభాకర్, యాదమ్మ,సాయి గణేష్,వెంకన్న మహేందర్, గట్టు సుమలత, కిన్నెర నాగేష్, కిన్నెర శ్రీనివాస్.,.తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సెక్రెటరీగా చిట్ల సంపత్



కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,ఏప్రిల్.06,తరంగాలు:మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రటరీగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని విలేజ్ కేసముద్రం కు చెందిన చిట్ట సంపత్ ను జిల్లా సెక్రెటరీగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. ఈ సందర్భంగా చిట్ల సంపత్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచిన అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు నరేందర్ రెడ్డి, మురళి నాయక్,బలరాం నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భూక్య ఉమా మురళి నాయక్, మాజీ జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు

# కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామ సర్పంచ్ కాయితీ ఆశదీప్ రెడ్డి ఉదారత చాటుకున్నారు

- యువతకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తా

**కల్వకుర్తి ఏప్రిల్ 06తరంగాలు ప్రతినిధి**

కల్వకుర్తి నియోజకవర్గం లోని తాండ్ర గ్రామంలో నలుగురికి ఆదర్శంగా నిలుస్తూ తాండ్ర అభివృద్ధి దేయంగా ముందుకు వెళ్తున్న వ్యక్తి తాండ్ర సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి తాండ్ర గ్రామంలో గ్రామానికి చెందిన రజక వృత్తిదారుడు చాకలి తిక్కయ్య ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అతనికి జీవనోపాధి మెరుగుపడాలనే ఉద్దేశంతో శనివారం సర్పంచ్ కాయితీ ఆశాదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఐరన్ బాక్స్ను అందజేశారు.అండగా నిలవడం కులవృత్తులపై ఆధారపడి జీవించే వారికి చిన్నపాటి సహాయం చేసినా వారి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.తనకు ఐరన్ బాక్స్ అందజేసి చేదోడువాదోడుగా నిలిచినందుకు లబ్ధిదారుడు తిక్కయ్య సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి కు మరియు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.




# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్,



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్. 06, తరంగాలు:**సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో (స్థానిక సంస్థలు), రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.అనిల్ కుమార్, అన్ని విభాగాల జిల్లా అధికారులు, తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, క్రిష్ణవేణి లతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన దరఖాస్తుదారులతో కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులు తీసుకొని వారి యొక్క వినతులను సవివరంగా విని సంబంధిత విభాగాల అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో పనిచేస్తున్న అన్ని విభాగాల జిల్లా అధికారులు ప్రతి సోమావారం నిర్వహించే ప్రజావాణి కి తప్పక హాజరు కావాలని లేనిచో శాఖాపరమైన చర్యలను ఎదుర్కోవలసి వస్తుందన్నారు.ఈ సందర్భంగా కురవి మండలం కంచెర్ల గూడెం గ్రామానికి చెందిన బి. కవిత తన భర్త అనారోగ్యం కారణంగా చనిపోయాడని ఆర్థికంగా ఇబ్బంది ఉందని వితంతు పెన్షన్ ఇప్పించి ఆదుకోవాలని కోరారు.కేసముద్రం మండలం తౌర్య తండా కు చెందిన శ్రీనివాస్ తాను గతంలో గ్రామంలో చేసిన వివిధ అభివృద్ధి పనులకు గాను ఎం బి ప్రకారం డబ్బులను ఇవ్వాలంటే తనకు కమిషన్ ఇవ్వాలని ప్రస్తుత సర్పంచ్ ఇబ్బంది పెడుతున్నారని తన సమస్యను పరిష్కరించి తన డబ్బులను ఇప్పించగలరని కోరారు.గూడూరు మండలం గుండెంగ గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు తమ గ్రామంలో 90 శాతం మంది రైతులు వ్యవసాయం సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, తమ గ్రామ క్లస్టర్ లో రైతులు 70 శాతానికి పైగా మొక్కజొన్న పంట పండించారని తాము ఉన్న ప్రాంతానికి మొక్కజొన్న కొనుగోలు కేంద్రం చాలా దూరంగా ఉందని మా గ్రామం నందు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం మంజూరు చేయాలని కోరారు.ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం గ్రామానికి చెందిన గుర్రం శివకృష్ణ తాను నిరుపేద వికలాంగుడినని మా గ్రామంలో పది సంవత్సరాలుగా రేషన్ డీలర్ ఇంచార్జి గా కొనసాగుతున్నారని అందువలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తనకు రేషన్ డీలర్ ఇంచార్జ్ ఇప్పించి నా కుటుంబానికి సహాయం చేయాలని కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో వచ్చిన ( 195 ) దరఖాస్తులను సంబందిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ మధుసూదనరాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం,డి.పి.ఓ హరిప్రసాద్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీమన్నారాయణ, ఎస్సీ కార్పొరేషన్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కిరణ్ కుమార్, జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అధికారి కిరణ్ కుమార్, లీడ్ బ్యాంకు మేనేజర్ యాదగిరి, డి వై.ఎస్.ఓ జ్యోతి, డి.ఈ.ఓ రాజేశ్వర్, డి.డబ్ల్యూ ఓ సబిత, మెప్మా పి.డి విజయ, హౌసింగ్ అధికారి భీమ్లు, ఎస్.ఈ ఏన్. పి.డి.సి.ఎల్ విజేందర్ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ అధికారి ధర్మేందర్, జిల్లా ఉపాధి అధికారి రజిత, పరిపాలన అధికారి పవన్ కుమార్, భూభారతి జిల్లా కో.ఆర్డినేటర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక

తరంగాలు

# రైతుల సంక్షేమమే లక్ష్యం





- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు
- ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటను విక్రయించాలి
- రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- పర్వతగిరి,ఏనుగల్లు లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపర్వతగిరి,

**06 ఏప్రిల్, తరంగాలు:రైతుల** సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలంలో రైతులకు తమ పంటకు సరైన ధర లభించేలా ప్రభుత్వం ముందస్తుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు. వరంగల్ జిల్లా మార్క్‌ఫెడ్ సహకారంతో సోమవారం పర్వతగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో మరియు ఏనుగల్లు గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం రైతుల పట్ల అనుకూల దృక్పథంతో పని చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటను విక్రయించాలని సూచించారు. ఈ కేంద్రాల్లో మొక్కజొన్నకు క్వింటాల్‌కు రూ. 2400 కనీస మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. రైతులు ఎలాంటి అనుమానాలు లేకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు తమ పంటను తీసుకురావాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పంట తూకం, చెల్లింపులు, ఇతర ప్రక్రియలు పారదర్శకంగా మరియు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, రైతులకు మద్దతుగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. రైతు కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపర్చడం, పంటలకు సరైన ధర కల్పించడం, వ్యవసాయానికి అనుకూల విధానాలు అమలు చేయడం ద్వారా రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు , జిల్లా అధ్యక్షులు అయూబ్, సర్పంచులు తొర్రి పద్మ,శంకర్, జాటోత్ శ్రీనివాస్ నాయక్,స్థానిక ప్రజాప్రతినిధులు, మార్క్‌ఫెడ్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాల కళాశాల బస్సులపై ప్రత్యేక డ్రంక్ డ్రైవ్ తనిఖీలు




**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్. 06, తరంగాలు:**మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పాఠశాల మరియు కళాశాల బస్సు డ్రైవర్లపై ప్రత్యేక డ్రంక్ డ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగింది . విద్యార్థుల భద్రతను ప్రధాన లక్ష్యంగా తీసుకుని చేపట్టిన ఈ కార్యక్రమంలో, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లతో సమన్వయం చేసుకుని బస్సుల ఫిట్‌నెస్, డ్రైవర్ల అర్హతలు మరియు వాహనాల భద్రతా ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించారు. తనిఖీల సందర్భంగా డ్రైవర్లకు బ్రెత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించి, మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే బస్సులకు సంబంధించిన అవసరమైన పత్రాలు, ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు, ఇన్సూరెన్స్, పర్మిట్ తదితర అంశాలను కూడా అధికారులు పరిశీలించారు. విద్యార్థులు ప్రయాణించే బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు మరియు ఇతర భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ మాట్లాడుతూ, విద్యార్థుల ప్రాణ భద్రతపై ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనం నడపడం ఒక తీవ్రమైన నేరమని, ముఖ్యంగా పాఠశాల మరియు కళాశాల బస్సుల డ్రైవర్లు మరింత బాధ్యతతో వ్యవహరించాలన్నారు. అన్ని విద్యాసంస్థలు తమ బస్సుల నిర్వహణ, డ్రైవర్ల ప్రవర్తన మరియు భద్రతా ప్రమాణాలపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ప్రయాణించే వాహనాల పరిస్థితిపై అవగాహన ఉండాలని సూచించారు. విద్యార్థుల భద్రతను కాపాడడంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ తెలిపారు.

## మీ సేవా చార్జీల పెంపు వెంటనే తగ్గించాలంటూ సీఎంకు వినతి



**నల్లబెల్లి, ఏప్రిల్ 6 తరంగాలు**

మండల సబ్ పోస్టాఫీస్ ద్వారా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి విజ్ఞాపన పత్రాన్ని పంపించారు. దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు పులి రమేష్ గౌడ్ మాట్లాడుతూ మీ సేవ ద్వారా జారీ చేసే కులం, ఆదాయం, నివాసం, జననం, మరణం, కుటుంబ సభ్యుల సర్టిఫికెట్లకు చార్జీలను 45 నుంచి 80 రూపాయలకు పెంచడం ప్రజలపై భారీ భారం మోపుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పెంపుతో సామాన్యులు, మధ్యతరగతి, ముఖ్యంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు పెంచిన మీ సేవా చార్జీలను వెంటనే తగ్గించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ముచింపుల ఉపసర్పంచ్ బొట్ల దయాకర్, ఎస్‌పీఎం అనిల్ పాల్గొన్నారు.

# అర కిలోమీటర్... 60 గుంతలు





- ఖిలా వరంగల్ తూర్పు కోటలో ప్రజల ఆగ్రహం
- హనుమాన్ గుడి జంక్షన్ నుంచి కోట వరకు రోడ్ దుస్థితి
- రోడ్ గుంతలపై పూలు చల్లి బీజేపీ నిరసన
- అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డ బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 6,తరంగాలు** : ఖిలా వరంగల్ తూర్పు కోట ప్రాంతంలో రహదారి పరిస్థితి రోజురోజుకూ దయనీయంగా మారుతోంది. కేవలం అర కిలోమీటర్ దూరంలోనే అరవైకి పైగా గుంతలు ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హనుమాన్ గుడి జంక్షన్ నుంచి కోట వరకు వెళ్లే ఈ రహదారి ప్రస్తుతం నిత్య నరకయాతనగా మారింది. ప్రతిరోజూ ఈ రోడ్డుపై ప్రయాణించే స్కూల్ పిల్లలు, వృద్ధులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక్క అడుగు ముందుకు వేయడానికే భయపడే పరిస్థితి నెలకొంది. వర్షం పడితే గుంతలు నీటితో నిండిపోయి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఈ సమస్యపై సోమవారం గ్రేటర్ వరంగల్ 37వ డివిజన్‌లో బీజేపీ నాయకులు స్థానికులతో కలిసి నిరసన చేపట్టారు. గుంతలపై పూలు జల్లుతూ వినూత్నంగా ఆందోళన వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాల క్రితం ఈ రోడ్డుకు శంకుస్థాపన చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని అధికారుల నిర్లక్ష్యంపై తీవ్రంగా మండిపడ్డారు. “రోడ్లు ఇలా ఉంటే ప్రజలు ఎలా జీవిస్తారు? అభివృద్ధి ఎక్కడ?” అని ప్రశ్నించారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్, ఖిల వరంగల్ మండల పార్టీ ఉపాధ్యక్షులు నాంద్రే అమర్ నాథ్, మండల ప్రధాన కార్యదర్శి గొల్ల రాజుకుమార్ , ఓబిసి మోర్చా అధ్యక్షులు బోలుగొడ్డు సతీష్, యువ మోర్చా అధ్యక్షులు గట్టికొప్పుల వంశీ ,బిజెపి సోషల్ మీడియా ఇంచార్జి సంగరబోయిన రంజిత్, బిజెపి బూత్ కో ఆర్డినేటర్ ముడిదే రఘునాథ్ , బూత్ అధ్యక్షులు బోల్ల కిరణ్, దేవర కమలాకర్ , బోలుగొడ్డు అమృత్ , రంజిత్ , మైదం రాజు, గన్నారపు రవి ,సీనియర్ బిజెపి నాయకులు పెసరు కుమార్, చింతం రమేష్, బిల్ల కిషోర్ , కిసాన్ మోర్చా అధ్యక్షులు బేర నరేందర్, బొమ్మిడి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లలో నాయి బ్రాహ్మణులకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి

**నల్లబెల్లి, ఏప్రిల్ 6 తరంగాలు**



నాయి బ్రాహ్మణ హక్కుల రక్షణ సమితి మండల కన్వీనర్ తంగెళ్ల భాస్కర్, ఇల్లు లేని నాయి బ్రాహ్మణ నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లలో ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కోరారు. మండలంలో అనేక కుటుంబాలు కిరాయిల ఇళ్లలో, రేకుల షెడ్లలో జీవనోపాధి కొనసాగిస్తున్నాయని భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో రెండో విడతలోనైనా నిజమైన నాయీ బ్రాహ్మణ లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయాలని అభ్యర్థించారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి నిరుపేదకు గూడు కల్పించడం ప్రభుత్వం బాధ్యత అని తెలిపారు. నిరుపేద నాయి బ్రాహ్మణులకు ఇళ్లు మంజూరు చేసి ప్రజల మన్ననలు పొందే నాయకుడిగా నిలవాలని ఎమ్మెల్యేను విజ్ఞప్తి చేశారు.

# దుర్గేశ్వరస్వామి ఆలయంపై ఆరోపణలు నిరాధారం

**చైర్ పర్సన్ స్పష్టం**



**వరంగల్ ప్రతినిధి,ఏప్రిల్ 6, తరంగాలు** : దుర్గేశ్వరస్వామి దేవాలయ నిర్వహణపై తనపై వస్తున్న ఆరోపణలను ఆలయ చైర్ పర్సన్ ఖండించారు. తన భర్తపై కొందరు కావాలనే అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వాటిలో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు.

ఆరోపణలు నిజమని నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని, కానీ అవి అసత్యమని తేలితే సంబంధిత వ్యక్తులు చట్టపరమైన పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఆలయ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి భక్తిగా సేవ చేయాలనే ఉద్దేశంతోనే పనిచేస్తున్నానని తెలిపారు. గత నాలుగు నెలలుగా ఆలయ అభివృద్ధి పనులకే పూర్తిగా కట్టుబడి ఉన్నానని, అవసరమైన చోట తన వ్యక్తిగత నిధులను కూడా వినియోగిస్తూ పనులు నిరంతరం కొనసాగించేలా కృషి చేస్తున్నానని వివరించారు. అయితే కొందరు అవగాహన లేకుండా లేదా ఉద్దేశపూర్వకంగా తనపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి ఆరోపణలపై ఎలాంటి విచారణకైనా సిద్ధమని, అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చైర్మన్ స్పష్టం చేశారు. ఈ అంశాన్ని మంత్రి, తమ నాయకుడు కొండా మురళీధర్ రావు దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఇకపై కూడా ఇలాంటి ఆరోపణలు కొనసాగితే పరువు నష్టం దావా వేయడానికి వెనుకాడబోమని చైర్ పర్సన్ హెచ్చరించారు.

## బిజెపి జెండా ఆవిష్కరించిన వన్నాల



**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 6,తరంగాలు** : రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాల మేరకు బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాశీబుగ్గ మండల కేంద్రంలో 18వ డివిజన్ లో బీజేపీ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ పాల్గొని బీజేపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అపురూప రజనీష్ నేత, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు రాకేష్, ఉపాధ్యక్షులు శివరాత్రి నాగరాజు, కార్యదర్శి గబ్బేటి ప్రవీణ్, ఎన్ ఆర్ ఐ సురేందర్, తేలి సుభాష్ , వేముల రవి , కిరణ్ కనుకుంట్ల, యుగేందర్ బోట్ల వినయ్, గణేష్, రాము ,మండల బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

THARANGALU DAILY NEWS
మంగళవారం, 07 ఏప్రిల్, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# రైతు సంక్షేమానికి పెద్దపీట

- ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 6,తరంగాలు** : రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.వరంగల్ జిల్లా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మార్క్‌ఫెడ్ సహకారంతో ఖిల్లా వరంగల్ ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.రైతులు తమ పంటను సులభంగా విక్రయించుకునేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేయడం పట్ల ఈ సందర్భంగా రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటకు సరైన ధర లభించేలా ప్రభుత్వం ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు మార్కెట్ యార్డుకు తీసుకొచ్చే మొక్కజొన్న పంటను నాణ్యత ప్రమాణాల ప్రకారం కొనుగోలు చేసి, రైతులకు త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత పాలకులు కాళేశ్వరం ప్రాజెక్టును ప్రజల ప్రయోజనాల కోసం కాకుండా ఏటీఎంగా మార్చుకున్నారని విమర్శించారు. పదేళ్ల రాష్ట్రాన్ని పాలించిన వారు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అధికారాన్ని కోల్పోయిన తరువాత కూడా బీఆర్ఎస్ నాయకులు దొర అహంకారంతో మాట్లాడుతున్నారని, ప్రజల మధ్యకి వెళ్లి చూస్తే ఎవరు అభివృద్ధి చేశారో ప్రజలే నిర్ణయిస్తారని అన్నారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి నెల మొదటి తారీకున ఉద్యోగులకు జీతాలు సమయానికి అందిస్తున్నామని, పెన్షన్లను కూడా సకాలంలో పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు.రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై కూడా దృష్టి సారించి అధిక దిగుబడులు సాధించాలని ఎమ్మెల్యే సూచించారు. పంటల సాగులో అధిక ఎరువులు, రసాయనాలు వాడడం వల్ల భూసారం దెబ్బతింటుందని తెలిపారు. ఇటీవల పారా క్విట్ డైక్లోరైడ్ అనే గడ్డి మందును బ్యాన్ చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందని ఆయన గుర్తుచేశారు.అదేవిధంగా వ్యవసాయ మార్కెట్‌లోని అగ్రిటెక్ ఆవరణను సందర్శించిన ఎమ్మెల్యే నాగరాజు గారు అక్కడ ప్రదర్శనలో ఉంచిన ఆధునిక వ్యవసాయ పరికరాలను పరిశీలించారు. రైతులు ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించి వ్యవసాయంలో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. అగ్రిటెక్‌లో అందుబాటులో ఉన్న పరికరాలు, యంత్రాల వివరాలను సంబంధిత ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా నాణ్యమైన వ్యవసాయ పరికరాలను అందుబాటులో ఉంచడంతో పాటు వీటిని అతి తక్కువ ధరలకు అందించాలని కంపెనీ ప్రతినిధులను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, మార్క్‌ఫెడ్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## బాధితుడికి పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శ,ఆర్థిక సహాయం



**రాయపర్తి, ఏప్రిల్ 6,తరంగాలు** :బాధితుడిని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తెట్టే కుంట తండా గ్రామానికి చెందిన బానోత్ హరి ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకోని, ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బాధితుడిని పరామర్శించి,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, స్థానిక సర్పంచ్ ఇస్లావత్ సంతోష్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, ఐత రామ్ చందర్,చందు రాము, సంకినేని ఎల్లస్వామి,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ



**హైదరాబాద్, ఏప్రిల్ 6,తరంగాలు** : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికేడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భాషబోయిన సుధాకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూండగా బాధితుడిని హాస్పిటల్ లో మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు



**హన్మకొండ ప్రతినిధి, ఏప్రిల్ 6,తరంగాలు** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మార్క్‌ఫెడ్ సహకారంతో హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండల పరిధిలోని వంగపహాడ్, నాగారం గ్రామాలలో పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు మరియు కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి ఘనంగా ప్రారంభించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పంటకు సరైన ధర లభించేలా ప్రభుత్వం ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే నాగరాజు రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులకు న్యాయమైన ధరలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. రైతులు పండించిన మొక్కజొన్న పంటకు మద్దతు ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, మధ్యవర్తుల ద్వారా రైతులు నష్టపోకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకే పంటను తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు.రైతుల సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే దేశం అభివృద్ధి సాధిస్తుందని, అందుకే రైతులకు అన్ని విధాలుగా అండగా నిలవడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఆయన వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో రైతులకు మేలు చేసే విధంగా అనేక నిర్ణయాలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు పండించిన పంటకు సరైన మద్దతు ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా అధికారులకు సూచనలు ఇచ్చినట్లు పేర్కొన్నారు.అలాగే కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు తాగునీరు, నీడ వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం వారి పక్షాన నిలబడి ప్రతి సమస్యను పరిష్కరిస్తుందని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. అనంతరం గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గత వారం రోజులుగా ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శిక్షణ తరగతులు జరుగుతుండగా ముఖ్యఅతిథిగా పాఠశాలకు వెళ్లి వారితో సరదాగా గడిపి ఒక మొక్కను నాటి వారికి పలు సూచనలు సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు, మార్క్‌ఫెడ్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, పాక్స్ ప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణి

- బీజేపీ నాయకులు అడుప రాజు

**వర్ధన్నపేట ప్రతినిధి, ఏప్రిల్ 6,తరంగాలు** :మృతుడి కుటుంబానికి బీజేపీ నాయకులు అడుప రాజు బియ్యం పంపిణి చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మల్లెపాక దుర్గయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు అడుప రాజు వారి కుటుంబాన్ని పరామర్శించి,వారికి 25 కేజీ ల బియ్యం అందజేసి ముమ్ముందు వారి కుటుంబానికి సహాయసహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ కార్యదర్శి రాయపురపు కుమారస్వామి, శక్తి కేంద్రం ఇన్చార్జ్ సట్ల అనిల్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పెందోట పవన్ (మహంత్), సీనియర్ నాయకులు మల్లెపాక దూడయ్య,సట్ల భిక్షపతి,కన్నెబొయిన దుర్గయ్య,బూత్ అధ్యక్షుడు వేల్పుల కార్తీక్, మల్లెపాక రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం “బీజేపీ నిరంతరం కృషి చేస్తుంది”

### బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు



వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 6,తరంగాలు : దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం బీజేపీ నిరంతరం కృషి చేస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు తెలిపారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం, ఖిలా వరంగల్ తూర్పుకోట ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ దేశ సేవకు అంకితభావంతో పనిచేస్తూ, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న మహత్తర పార్టీ అని పేర్కొన్నారు. పార్టీ స్థాపన నుండి ఇప్పటి వరకు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో ముందంజలో ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ జెండా ఎగరవేతకు సాక్షులయ్యారు. కార్యక్రమం దేశభక్తి నినాదాలతో ఉత్సాహభరితంగా కొనసాగింది.